18.10.56

GOLKONDA PATRIKA
Hyderabad . Dt.

సంపుట 9 ... సంచిక 247
పేజీలు 4 ... వెల 0.1.0
హైదరాబాద్ ... బుధవారం
17 — 10 — 1956

తెలంగాణా బాధ్యత దినపత్రిక

Estd 1925 Reg H 45

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

ప్రకటన

ఒక పెంపుడిల్లు 2½, 213-15-5 ఉస్మాన్‌పుర్‌లో గలదు. శ్రీమతి జన్మదిన్ బాజే వ్యాపారి మహారాజ్‌గంజ్ వారు 7 వ అక్టోబర్‌కు వారాంజ్ చేయగా శ్రీ లాల్‌చందు వల్లు భగీరథ్ ఓకాగాను కొని బయానా ఇచ్చినారు. కావున ఎవరికైన అక్షేపణ ఉన్న పక్షము దినములలో తెల్పుగలరు తర్వాత ఎవరి అక్షేపణ చెల్లదు.

రాజ్ ఆక్షనర్ ఛత్తాన్ బజార్.

నవబొంబాయిరాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ వై. బి. చ్యవన్ ఎన్నిక

ఆంధ్రప్రదేశ్‌లో ఉపమంత్రులుండరట

ఒక ముస్లిం మంత్రి, 3:2 నిష్పత్తిలో మంత్రుల ఏర్పాటు

హైదరాబాద్, అక్టో 16

ఆంధ్రప్రదేశ్ నాయకత్వ ఎన్నిక ఈనెల అయిదో తారీఖుల్లో జరిగిపోనున్న యిరువురి సంవర్ధంలో ఆంధ్ర ప్రదేశ్ నూతన మంత్రి వర్గ నిర్మాణాన్ని గూర్చిన ఊహలు కూడా కొద్దిగా చెల్వడుతున్నాయి. కొత్త మంత్రి వర్గం 3:2 నిష్పత్తిలో ఆంధ్ర, తెలంగాణ ప్రాంత మంత్రులతో కూడి ఉంటుంది- ఎలాగూ నాయకత్వ ఎన్నికలో గెలవనున్నది ఆంధ్ర ప్రాంత వ్యక్తి కాబట్టి ఉపముఖ్యమంత్రి పదవి తెలంగాణా ప్రాంత వ్యక్తికి ఒకరికి లభించకతప్పదు- మంత్రివర్గంలో ముస్లిం కూడా ఒకరు ఉంటారు-

ప్రస్తుతానికి ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గంలో ఉపమంత్రు లంటూ ఉండరని తెలుస్తున్నది- అంతగా అవసరమనుకొస్తే తర్వాత ఏమన్నా ఉప మంత్రుల ఏర్పాటు ఉండవచ్చునని అనుకుంటున్నారు-

ఆంధ్రప్రదేశ్ నాయకత్వ ఎన్నికకై 50 మంది తెలంగాణ శాసన సభ్యులు యీనెల 19వ తేదీలు దేరకున్నాలు వెళ్ళి ఎన్నిక అనంతరం అందరితో కలిసి తిరిగివస్తారు-

ఈలోగా యీబాధ్యతానికే ప్రస్తుతమంత్రులు తమతమ ప్రస్తుత అధికారనివేశాలను ఖాళీచేస్తారు.

హైదరాబాదులో ఉద్యోగులకు ఎక్కడ చోటుచూపించాలన్న సమస్య ఇంకా తీరనేలేదు. అనలు అందరికన్న చికాకులోఉన్నవ్యక్తి పనకుల కంట్రోలర్ అనడం అతిశయోక్తికాదు.

ఆంధ్రప్రదేశ్ ఛీఫ్ సెక్రటరీ శ్రీ ఓ. పుల్లారెడ్డి కనఉద్యోగులతోపాటు 28వ తేదీన హైదరాబాదుకు రాగున్నారు.

సమాచారశాఖ ఆఫీస్

ప్రస్తుతం ముకరంజాహిల్స్‌లో ఉన్న సమాచార పౌరసంబంధశాఖ కార్యాలయాన్ని ప్లానింగ్, పబ్లిసిటీ, అభివృద్ధి, జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలకు దగ్గరలోఉంచే నిమిత్తం సెక్రటేరియట్ భవనాలలోకి మార్చే ఆలోచనలుకూడా ఉన్నాయి. టెలిఫోన్ మున్నగు అన్ని సౌకర్యాలతో ఒక పెన్షన్‌కూడా ఏర్పాటు చేస్తారట. ప్రస్తుతానికిమాత్రంసమాచారశాఖ కార్యాలయం (1957 ఏప్రిల్ వరకు) యిప్పుడున్నచోటే ఉంటుంది- అప్పటికి పూర్వాదిలభించినట్లయితే అందులోకి మారుతుంది.

నెహ్రూ కార్యక్రమ సంఘం

ప్రభానెహ్రూ ఆంధ్రప్రదేశాభివృద్ధి. నెహ్రూత్సవాన్ని ప్రారంభించేందుకు అక్టోబరు 31వ తేదీన వచ్చి నవంబరు 8 వరకు హైదరాబాద్‌లో ఉంటున్నందున ఆయన కార్యక్రమాలను నిర్ణయించేందుకు వ్యవసాయమంత్రి డా॥ చెన్నారెడ్డి అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖ డైరెక్టర్ శ్రీ కపిల రాశిపతి కన్వీనర్‌గా ఒక కమిటీ ఏర్పాటైంది.

సమ్మెదారుల ఊరేగింపు

హైదరాబాద్ అక్టో 16

సమ్మెకు నాయకత్వంవహిస్తున్న ముద్దార్ సంఘానికి అనుబంధించిఉన్న విద్యుచ్ఛక్తి, వాటర్‌వర్క్స్, పబ్లిక్ గార్డెన్స్, మ్యూజియా శాఖ, హుసైనీ రాజాదాన్ కార్పొరేషన్, వర్క్స్ యూనియన్ ఒకమైలుపొడవు ఊరేగింపు జరిపారు. జి. రామారావు, కె. రాంకిషోర్ (ఎం. ఎల్. ఏ లు), టి. గోవిందసింగ్, కె ఆర్. గోపాల కృష్ణార్లు ఊరేగింపునిర్వహించారు.

కేంద్ర మంత్రిగా శ్రీమురారీ

ఇప్పుడు మార్గం నిరాటంకం

బొంబాయి, అక్టో 16

నవబొంబాయి ముఖ్యమంత్రిగా శ్రీ వై-బి- చ్యవన్ ఎన్నికైనందున యీక ప్రస్తుతముఖ్యమంత్రి శ్రీమురారీదేశాయి కేంద్రంలో మంత్రికావడానికి మార్గం నిరాటంకమైంది.

సరితూలనా దక్షుడుగా పేరొందిన శ్రీ మురార్జీని తన మంత్రివర్గంలోకి తీసుకోవాలని ప్రధాని నెహ్రూ ఎన్నాళ్లనుండో అనుకుంటున్నందున త్వరలోనే మురార్జీ కేంద్రమంత్రి కావడం తథ్యమని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

హైదరాబాద్ ఉద్యోగుల భీమానిధి

బొంబాయి, మైసూరు ప్రభుత్వాలుకూడా అంగీకరించనిశ్చయం

హైదరాబాద్, అక్టో 16

హైదరాబాద్ రాష్ట్రంనుండివలసపోయబడుతున్న ఉద్యోగులకునంబంధించిన హయిదరాబాద్ స్టేట్ జీవిత భీమానిధి పాలసీలను అంగీకరించడానికి బొంబాయి, మైసూరు రాష్ట్ర ప్రభుత్వాలు నిశ్చయించాయి.

ఈ రెండు రాష్ట్రాలకు పంపబడే ఉద్యోగుల జాబితాలను సాధ్యమైనంత త్వరగా భీమానిధి అధికారికి అందజేయాలని సర్క్యులర్ పంపబడింది.

బస్సు సర్వీసు జాతీయకరణ

సిలోన్ ప్రభుత్వ నిర్ణయం

కొలంబో, అక్టోబర్ 16

సింహళంలో బస్సుసర్వీసులన్నీ జాతీయంచేస్తూ ఒకశాసనం నిర్ణయించే శాసనం త్వరలో కావింపబడగలదని నేడు తెలియవచ్చింది.

ఈజాతీయీకరణను ప్రశాంతంగా సమర్థవంతంగా నిర్వహించేందుకు సిలోన్ ప్రభుత్వం కొందరు విదేశీ నిపుణుల సహాయాన్ని కూడాపొందదలుస్తున్నది. ఈలోగా అవసరమైన శాసన రచన జరుగగలదు.

'జీసస్ త్రాగుబోతు' అనుశీర్షికతో శ్రీ పి.ఎస్. ఆచార్య రచించిన తెలుగు కరపత్రాన్ని ప్రభుత్వం నిషేధించి దాని కాపీలను స్వాధీనపరచుకొంది.

చేనేత వస్త్రం చిల్లర అమ్మకంపై ప్రత్యేక రిబేట్

దీపావళి సీజన్‌కోసం కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 16

ఈ యేడాది దీపావళి మహోత్సవాలసందర్భంగా ప్రస్తుతసీజన్‌లో చిల్లరగా విక్రయించబడే చేనేతవస్త్రానికి ప్రత్యేక రిబేటు యివ్వడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది.

చేనేత సహకార సంఘాలు, ప్రభుత్వ డిపోలద్వారా యీసీజన్‌లో అమ్మేచిల్లర చేనేతవస్త్రం అమ్మకంపై రూపాయికి అణన్నర కాకరెండణాలు రిబేటు లభిస్తుందన్నమాట.

కొనుగోలు సహకార సంఘాలు అమ్మేవస్త్రంమీద అదేచేనేతసహకార సంఘాలనుండి కొన్నదైతే అణన్నర కాకుండా రెండణాలు, యితరత్రా కొన్నదైతే అణాకాకుండా అణన్నర రిబేటు యివ్వబడుతుంది.

ఈ రిబేటు అక్టోబరు 20 నుండి నవంబరు 2 వరకు (ఈరెండుతేదీలూ కలుపుకొని) నిర్దిష్టమైన దీపావళి సీజన్‌కు వర్తిస్తుంది.

ఈ ప్రత్యేక రిబేటు టోకు అమ్మకానికి వర్తించదు కూడా.

ఈ రిబేటు వ్యవహారం దసరా ఉత్సవాల సీజన్‌లో లభించి ఉన్నందున యీమారు ముఖ్యంగా బెంగాల్‌లో మాత్రం ఉండదు.

రాష్ట్ర చేనేతబోర్డు

ఈనేత రాష్ట్ర చేనేతబోర్డు ఆఖరి సమావేశం జరిగినప్పుడు చేనేత వస్త్రోత్పత్తికోసం అధికంగా సహాయపడేందుకు అఖిలభారత చేనేతబోర్డు నిశ్చయించినట్లు తెల్లడించబడింది.

అంటే ఉత్పత్తిచేసే ప్రతి మగ్గానికి ఋణపరిధిని రు. 300కు పెంచడం, చేనేత కార్మికులకు ఇచ్చే గ్రాంటు రు. 218కి పెంచడంజరుగుతుందన్నమాట. అపెక్స్ బ్యాంకులకు పెయిడప్ పెట్టుబడి ఎంతఉంటే అంతకు 10 రెట్లు ధనాన్ని పొన్నుగా నిధి నుండి కేంద్రం కుంజారు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లుకూడా తెలుపబడింది.

ఈ సమావేశంలో మాట్లాడుతూ కామర్స్ పరిశ్రమలశాఖ డైరెక్టర్ శ్రీ టి. వి. విద్యాసాగర్ యిప్పటికి 90 శాతం చేనేత కార్మికులు సహకార సంస్థల్లో సభ్యులు అయ్యారని చేకూరుతటం హైద్రాబాద్ చేనేత వస్త్రం ప్రసిద్ధిశాలికావడమే తెలియజేస్తుంది.

వెండిబంగారాల జోడెద్దులబండి!

నేడుజప్తుచేయబడినఒకనవాబుగారి అలనాటివైభవచిహ్నం

హైదరాబాద్, అక్టోబర్ 16

అమూయిక ప్రజలు పనుటోష్ట్రి పేకరించిపెట్టిన ధనంతో అలనాటి నవాబులు, హైద్రాబాద్ ప్రముఖులు ఎటువంటి దర్జాలతో బ్రతికేవారో ఒక స్మారక బ్యాంకారస్తుడు 11 లక్షలకు డిక్రీ పొందినందున జప్తు చేయబడిన కీ. శే. నవాబ్ గాలిబ్ జంగ్ ఆస్తిచూస్తే తెలుస్తుంది.

ఛీఫ్‌కోర్టులోకోర్టు ఆవరణలో చేర్చిన ఆ నవాబు ఆస్తిలో బండి, బంగారు రేకులు తాపిన ఒక జోడెద్దుల బండి ఒకటి వలువుర్ని ఆకర్షించింది. బండి అంతా వెండి, బంగారమే. లోన చిత్రవిచిత్ర వస్త్రపులు ఖచితమై ఉన్నాయి. ఒక బ్యాంకారస్తుడు ఒకవేళ రాయితో వచ్చి ఆబండి వెండిబంగారాలపాళ్ళు తెలుసుకోవాలనికూడా తయారయ్యాడు. దాన్ని అమ్మినా లక్షరూపాయలిచ్చి కొనడానికి కూడా మరో లక్షాధికారి సిద్ధపడుతున్నాడన్నాడు. (ఎ.ఎన్.ఎస్.)

మద్రాసులోనితెలుగు విద్యార్థులకు సౌకర్యం

తమిళులపట్ల ఆంధ్రప్రభుత్వంచూపుతున్న శ్రద్ధ వంటిది అవసరమని శ్రీగోపాలరెడ్డి

కర్నూలు, అక్టో 16

ఆంధ్రలో కాపాబాద మైనార్టీలకు ముఖ్యంగా చిత్తూరుజిల్లాలోని తమిళం మాట్లాడేవారికి సాధ్యమైనన్ని సౌకర్యాలూ కల్పించడానికి ఆంధ్రప్రభుత్వం కృషిచేస్తున్నదనీ అలాగే మద్రాసులోఉన్న తెలుగు వారిసౌకర్యాలకై మన్నాను ప్రభుత్వంకూడా శ్రద్ధ తీసుకొంటుందని ఆశిస్తున్నాననీ నేడు ఆంధ్ర శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ బి-గోపాలరెడ్డి ప్రకటించారు.

మద్రాసులో తెలుగు విద్యార్థుల కెదురౌతున్న కష్టాలను గురించి అసెంబ్లీలో శ్రీ డి. రామకృష్ణం ప్రశ్నచేయగా శ్రీ గోపాలరెడ్డిగారు పై జవాబిస్తూ ఒకవేళ కాపాబాద మైనార్టీలకు సౌకర్యాల కల్పనలో విదైనా కష్టనష్టాలేర్పడితే రాష్ట్రాల పునర్విభజన సంఘం తరువాత దీనిని కౌన్సిల్ ఆ వ్యవహారాన్ని చేపట్టవచ్చునన్నారు.

మరో ప్రశ్నకాయిన జవాబిస్తూ ఆంధ్ర ప్రదేశ్ అవతరణోత్సవ మహాసభలకాన రాష్ట్రంలోఉన్న ఖైదీల నందరినీ విడుదలచేసే తలంపు ఏమీ లేదనికూడా స్పష్టంచేశారు.

మద్రాసు రాష్ట్రంలో ఆంధ్రీ-మద్రాసును సరిహద్దు వివాదంపై తమిళ అరుసుకజగం జారంభించిన ప్రత్యక్ష చర్యోద్యమంలో నేడు మరో 31 మంది అరెస్టయినట్లు వార్త అందింది.

పిఠాపురం తాలూకాలో వర్షాల వల్ల వరదలవల్ల పంటకు అంగనష్టాన్ని గూర్చి చర్చించాలని నేడు తేలుడిన బాయిదా తీర్మానాన్ని అధిదర్శనీయాంశము కావడగ అర్హతలేనిదని స్పీకర్ శ్రీ ఆర్- ఎన్- ఎన్ దొర త్రోసివేశారు. తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీ ఎ- గోపాలకృష్ణరావు (కాం) పిఠాపురం తాలూకాలో 17 లక్షల విలువ గల మిరప పంట నాశనమైందని తెలిపారు. రిజర్వ్యుమంత్రి శ్రీచంద్రమౌళి వరద పీడితులకు అన్ని విధాలా సహాయం చేయబడుతున్నదని వివరించారు-

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇకనమిక్స్‌లో అక్టోబర్ 17 వ తేదీన సాయంత్రం 5.30 గంటలకు వచ్చిన ఆఫ్రికా ఇటీవల పరిణామాలు అనే విషయంపై రాజా బి-రామేశ్వరరావుగారు ప్రసంగిస్తారు- 18 వ తేదీ సాయంత్రం 5-30 గంటలకు మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీ దేవీగూడా ఈ ఇన్‌స్టిట్యూట్‌లో ఒక ప్రసంగాన్ని చేయగలరు-

యునెస్కో అధికారులు

60 మంది ఇండియాకు ప్రయాణం

న్యూఢిల్లీ, అక్టో 16

పక్ష రాజ్య సమితి విద్యా శాస్త్రీయ సాంస్కృతిక సంస్థ (యునెస్కో)కు చెందిన 60 మంది అధికారులు యీవేళ విమానంలో ఇండియాకు బయలుదేరారు-

వచ్చేనెలలో న్యూఢిల్లీలో జరుగనున్న యునెస్కో సమావేశానికి యింకా వొచ్చి అట్టుగావస్తున్న అధికారులలో కూడాఉన్నదన్న మాట- యునెస్కోలో సభ్యత్వం గల 77 దేశాలనుండి ఢిల్లీలో జరిగే సభకు దాదాపు వెయ్యి మంది ప్రతినిధులు హాజరవుతారు- ఇటీవల నిర్మించబడిన ఆశోక, అనవద హోటళ్లలో వారికి బసలు ఏర్పాటుపుతున్నాయి-

శ్రీమతి దుర్గాబాయ్ రాక

హైదరాబాద్, అక్టోబర్ 16

కేంద్ర సాంఘిక సంక్షేమబోర్డు అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ అక్టోబరు 20వతేదీనాడు విల్లి నగరంలో సాల్బగిరాలుండి 24వ తేదీ రైలులో పూనా వెళ్తారు.

నాయకత్వపు పోటీ

కేంద్ర పార్లమెంటరీ బోర్డు టెలిగ్రాం

న్యూఢిల్లీ, అక్టోబర్ 16

కేంద్ర కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు, వివిధ రాష్ట్రాల్లో శాసనసభా కాంగ్రెస్ పార్టీ నాయకులనెన్నికల్లో ఏకూటమిలోకి యోగ్యం కలిగించుకోనడం లేదనీ, శాసనసభ్యులే తమ నాయకునిని ప్రజాస్వామ్యపద్ధతులద్వారా ప్రశాంతవాతావరణంలో ఎన్నుకోవాలని నేడు ప్రకటించింది. పార్లమెంటరీబోర్డునాయకత్వానికినిలబడు వ్యక్తులపైనా ఏకూటంలోనూ ఒత్తిడి చేయ సంకల్పించలేదని నేడు విస్పష్టపరచబడినది. ఈ విషయాన్ని నేడు ప్రకటనద్వారా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీయు.ఎన్. ఢేబర్ ఆంధ్ర నాయకులను శ్రీయుతులు ఆకాశ్యరంగా, గౌతులచ్చన్న ప్రభృతులకు తెలియజేశారనిఅధికారికార్యాలు తెలియవచ్చింది. ఇందుకు సంబంధించిన టెలిగ్రామ్‌యిట్లు పూర్తి పాఠమిలా ఉంది: "కేంద్ర పార్లమెంటరీబోర్డు కాంగ్రెస్ పార్టీలో ప్రక్షుభ్రత, అంతర్గతిక సామ్రాజ్యం, బ్రహ్మత నడలిపోకుండా కాపాడుటకు ప్రయత్నిస్తుంది. పార్టీనాయకత్వానికి పోటీచేయదలచిన వ్యక్తులు పోటీచేయడం వలన పార్టీలో ప్రవర్తిస్తూ ఉన్నంతవరకునాయకత్వ పోటీవల్ల కలుగు దుష్పరిణామాలేవీ ఉండవు. ఈకనుద్దేశంతోనే మేము ఆయా వ్యక్తులను పోటీనుండి విరమింపుమనుమని కోరడంలేదు. అలాగే అలాగే ఆయా వ్యక్తులకుకలవు పార్టీలో ఎంతవరకు కలవన్నవిషయం ఆనాయకుల ప్రవర్తనపైఆధారపడిఉంటుంది. కాబట్టి నకకుంగా, నమ్మదేశంతో అనుకు పోటీ పార్టీ ప్రక్షుభ్రతకు ఏకూటం విరుద్ధం కావని బోర్డు విశ్వాసం మా తో సంప్రదించిన వారందరికీ ఇదే మా సందేశం."

న్యూయార్క్ పత్తి

న్యూయార్క్, అక్టోబర్ 16

ప్రారంభం	34.00
ముగింపు	33.90

జిల్లా కేంద్రంమార్పు

జిల్లా కమ్యూనిస్టుపార్టీ దృక్పథం

ఆదిలాబాద్, అక్టోబర్ 16

"ఆదిలాబాదు జిల్లా కమ్యూనిస్టు కమిటీకార్యదర్శి శ్రీదాబాకరరావు (ఎం.ఎల్.ఏ.)ఇలావ్రాస్తున్నారు:

"ఆదిలాబాదు జిల్లా కేంద్రము ఆదిలాబాదునుండి నిర్మల్ లేదా కడంకు మార్చాలని కొందరువ్యక్తులు ప్రయత్నిస్తున్నారు. ఈ సమస్యపై మీటింగులు పెట్టటం, కమిటీలు ఏర్పర్చటం, సంతకాల సేకరణలాంటివి పత్రికలలో ప్రకటనలు వస్తున్నాయి.

జిల్లా కేంద్రం మార్పు సమస్య కొత్తేమీకాదు. 16 సంవత్సరాలక్రితం జిల్లా కేంద్రం ఆసిఫాబాదునుండి ఆదిలాబాదుకు మార్చేటప్పుడు ఆసిఫాబాదు మరియు నిర్మల్‌లోని కొందరు వ్యక్తులు తీవ్రంగా వ్యతిరేకించారు. అయినప్పటికీ ఆదిలాబాదుకు అన్ని విధాల సరైన స్థలంగా ఎంచి జిల్లా ఆఫీసులన్నీ మార్చినతరువాత చిల్లింగులు మరియు యితర అవసరాలకై లక్షలకొద్దీ రూపాయలు ఖర్చుచేయటం జరిగింది. ఇంతేగాకుండా యిక్కడ రైల్వేస్టేషను, వ్యాపార కేంద్రం పుండటంవల్ల కొన్ని సంవత్సరాలలో జిల్లాలోనియితరపట్టణాలకంటే ఆదిలాబాదు చాలాఅభివృద్ధి గాంచింది. సూపర్ ఫ్లాను ప్రకారం పట్టణాభివృద్ధి జరుగుచున్నది. నీళ్ళ యిబ్బందిని తీర్చడానికైమూలమూలల పైపులైన్లు వేయించటం జరిగింది. ఆదిలాబాదు, జిల్లాకు మధ్యలోలేదనే వాదనవుంది. ఈదృష్టితో చూచినా నిర్మల్ కూడా జిల్లాకు మధ్యలోలేదు కాబట్టి దానిని జిల్లాకేంద్రంచేసినా ఈసమస్య పరిష్కారంగాదు. కాని ఆసిఫాబాదునుండిఉట్నూరు, ఆసిఫాబాదునుండి సిర్పూరుకుతయారుచేయనున్నరోడ్లుపూర్తి అయ్యాయంటే ఆసిఫాబాదు మరియు సిర్పూరుప్రజలకు నిర్మల్‌కంటే ఆదిలాబాదే దగ్గరగావుంటుంది.

చన్నూరువాళ్లకు కూడా నిర్మల్ నుండి ఆదిలాబాదు రావటం అంతే మీ కష్టముండదు- మొత్తానికి విదృష్టితో చూచినా జిల్లా కేంద్రం మార్పు గురించి బలమైన కారణాలు కానరావటంలేదు.

నిర్మల్ పౌరులు తమ పట్టణాభివృద్ధి కోరుతున్నారంటే హర్షించదగిందే- కాని దీనికై జిల్లా కేంద్రం కావాలనే లేదు- వ్యాపారం, పారిశ్రామికాభివృద్ధిలో పట్టణాభివృద్ధి జరుగును- ఉదాహరణకు జాల్నా, ఇలా కేంద్రం కానప్పటికి అనతికాలంలోనే పట్టణాభివృద్ధి చెందుతున్నది.

పోటీచేసినశ్రీహరేఓటమి

మధ్య ప్రదేశ్‌కు శ్రీ శుక్లా ఏకగ్రీవ ఎన్నిక

బొంబాయి, అక్టో 16

బొంబాయి ప్రభుత్వస్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ వై. బి. చ్యవన్ నవబొంబాయి రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపార్టీనాయకుడుగా నేడు ఎన్నుకోబడినారు.

శ్రీ చ్యవన్‌కు 33 వోట్లు రాగా అతని ప్రత్యర్థి శ్రీ బి- ఎన్- హీరేకు 111 వోట్లు వచ్చాయని ఎన్నికను పర్యవేక్షించిన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ శ్రీ మాధవన్ నాయర్ వెల్లడించారు.

రాష్ట్రప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ ద్విభాషా రాష్ట్ర బొంబాయి ముఖ్యమంత్రి పదవినిపోటీ నుండి విరమించుకొంటూ అందిన నిర్ణయం గైకొనడంవల్ల నవబొంబాయి రాష్ట్రముఖ్యమంత్రి పదవికిపోటీ చేయడానికి నేను బి-యన్- హీరే, వై-బి- చ్యవన్‌గారలు నిలిచారు.

శ్రీ చ్యవన్ ఎన్నికైనంకనే శ్రీ మురార్జీ లేచి నూతన నాయకునికి అందరూ విశ్వాస పాత్రతను తెలిపుచ్చవలసిందిగా కోరారు. ముఖాముఖుచుకుపోయినప్పటికీ శ్రీ హీరే తన విశ్వాసపాత్రతను వెల్లడించారు. శ్రీచ్యవన్ కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీమురార్జీదేశాయి తాను పోటీ నుండి వైదొలగడాన్ని గూర్చి వివిధ వర్గాలతో ముచ్చటిస్తూ తాను ఎన్నడూ ఏపదవికీ పోటికి నిలువలేదని తెలిపారు. పదవులకు పోటీపడడం తనతత్వం కాదని ఆయన వివరించారు.

మధ్యప్రదేశ్ శాసనసభా కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా నేడు పండిత రవిశంకర శుక్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1938 నుండి ఈయన నాల్గవసారి ముఖ్యమంత్రి అయ్యారు.

ప్రస్తుత మధ్య భారత్ ముఖ్యమంత్రి శ్రీతకత్‌మల్ జైన్ పేరును ప్రతిపాదించగా మధ్యభారత్ పి-సి-సి- అధ్యక్షుడు భాన్‌పాలా, వింధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి శంభునాథ్ శుక్లా, భోపాల్ ముఖ్యమంత్రి డా॥ ఎన్.బి. శర్మ బలపరిచారు.

కొత్త మధ్య ప్రదేశ్‌కు చెందిన 274 కాంగ్రెస్ శాసనసభ్యులకు గాను 207గురు హాజరయ్యారు. శాశ్వత మంత్రివర్గంలో 11 మంది ఉంటారట. భోపాల్‌లో నవంబరు 1 న కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారం కావిస్తుంది-

ఇతర రాష్ట్రాల్లో

పంజాబ్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, మైసూరు రాష్ట్రాల నాయకత్వ ఎన్నికలకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శుల పర్యవేక్షణఉంటుంది.

చండీగఢ్‌లో 19వ తేదీన, కర్నూలులో 21వ జరిగే పంజాబ్, ఆంధ్రప్రదేశ్ నాయకత్వ ఎన్నికల పర్యవేక్షణకు శ్రీమన్నారాయణ నియోగింపబడ్డారు- మైసూరులో 21వజరిగే ఎన్నికకు శ్రీయశ్వంత్‌రావ్ చవాన్ పరిశీలకులుగా వ్యవహరించారు.

గంగవరి వరదలు

ప్రమాదం మట్టం చేరిన నీటి ప్రవాహం

కాన్పూరు నగరంలోకి

కాన్పూరు, అక్టో 16

గంగానదిలో వరదల ఉధృతం ప్రమాద కారిగా పరిణమించింది. వరద మట్టం ఇప్పుడు 374 అడుగులుంది. అంటే 1948 వరదల నాటి ప్రమాదమట్టం- అంటేకాక 1910లో వచ్చిన అధిక వరదల అత్యధిక మట్టం అన్నమాట.

ఈ గంగానది వరదలవల్ల కాన్పూరు జిల్లాలో 12 గ్రామాలకు ముంపు ప్రమాదం ఉంది. ఇప్పటికే 30 గ్రామాలమట్టూ నీరు చేరింది. కొన్ని చోట్ల వరదనీరు ఒకటిన్నర అడుగులోతుకు నిలిచింది కూడా.

గంగానది వరదనీరు కాన్పూరు నగరంలోని పల్లపు ప్రాంతాలకివచ్చి నండున అక్కడంతా ప్రజలు భీతి చెందుతున్నారు- వరద ప్రాంతాలకు అధికారులుబయల్దేరి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేరుస్తున్నారు.

ఈ రాత్రి వాతావరణాన్ని బట్టి చూస్తే ఇంకా గంగానది నీటిమట్టం పెరిగే సూచనలేగాని తగ్గేసూచనలు కానరావడం లేదు.

నదికి రెండో ప్రక్కనగల ఉన్నావ్ జిల్లాకు చెందిన 150 పల్లపు ప్రదేశాలు కూడా నేడు ముంపు పాలయ్యాయి- కంటతెల్లో నాశనమయ్యాయి- ఈ వరదనీరు ఉన్నావ్-కాన్పూరురోడ్డుమీద మూడునాల్గు మైళ్లమేర వ్యాపించింది.

రూ. 100 బహుమానము

1949 నుండి 51 సంవత్సరములకు సంబంధించినప్పటి లెక్కలు మరియు బిల్లు బుక్కులు, ఫైల్స్‌లు గల మూటను 13-10-56 తేది సా॥ 7-30 గంటలకు హైద్రాబాద్ నుండి కాజీపేటకు పోవు ఎక్స్‌ప్రెస్ లో నాంపల్లి స్టేషన్‌లో పోయినవి. వాటిపై లేబుళ్లు బాపనయ్య విజయవాడ అను పేరు గలదు. దొరకినవారు ఈ క్రింది అడ్రసుకు తెచ్చిఇచ్చిన రూ. 100 బహుమానింపబడును.

సురాజమల్ దులీచంద్

బట్టల దుకాణం,	బట్టల దుకాణం,
పత్తర్‌గట్టి	పాగాబజారు
హైద్రాబాదు.	సికింద్రాబాదు.

మద్యం త్యాగి ఇరువురి మృతి

ఇది మినహా వైభవంగా ఉభయ నగరాల్లో దసరా వేడుకలు

సికింద్రాబాద్, అక్టో 16

దసరా ఉత్సవాల సందర్భంగా నిన్న మద్యం సేవించిన యిరువురు వ్యక్తులు ఇక్కడ జనపోయారు మరొక్కరు ఆసుపత్రిలో చేర్చబడ్డారు- ఈ బాధితులవిషయమై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఇది మినహా ఉభయ నగరాలలో దసరా ఉత్సవాలు కడుమైభవంగా ప్రశాంతంగా నిర్వహింపబడ్డాయి. గత రాత్రి) సీతారాంబాగ్‌లో రావణుని దిష్టి బొమ్మకు దహన సంస్కారోత్సవం జరుపబడింది. నిన్న నగరంలోని సిక్కులు గౌలీగూడానుండి కిషన్ గంజ్ వరకూ ఊరేగింపు జరిపారు.

ముజ్జాహ్ సంఘంవారు ప్రారంభించిన సమ్మెనిన్న 10వ రోజుకడిచింది. సమ్మెదార్లు కూడా పూర్వాడీలోని మైదానంలోచేరి దసరా ఉత్సవాలు జరిపారు. శ్రీ కార్మికులు బతకమ్మ పాటలు పాడారు, మగవారు కోలాటం పాటలు పాడారు.

ఇండియా ప్రభుత్వమింట్ వర్కర్లు స్టాంపు శాఖ వర్కర్లుసమ్మెదార్లకట్ల సానుభూతి సూచకంగా దసరా ఉత్సవాలురద్దుచరచి వారికోసంవసూలైన ధనాన్ని సమ్మె కమిటీకి విరాళంగా యిచ్చారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియచేయడమేమనగా శ్రీమతి బెజిగం సువర్ణమ్మ జె జె వీరన్నగారి బంగారు, వెండినగలు మా వద్ద గిర్వీ ఉన్నవి. విడిపించుకొనుటకు నోటీసులు వకీలు ద్వారా ఇప్పించినను ఇంతవరకు డబ్బు చెల్లించలేదు. కావున సదరుబంగారు, వెండినగలు 25-10-56 తేదీ గురువారము 12 గంటలకు లింగాలక్ష్మయ్యగారి దుకాణము సరాపుబజారు సికింద్రాబాదులో వేలం వేయబడును. అవసరముగలవారు నగదు రూపాయిలు ఇచ్చి తీసికోవచ్చును.

ఇట్లు

చిట్టా రాజయ్య

సికింద్రాబాదు.

అప్పులు

పంచవర్ష ప్రణాళిక క్రింద అప్పులు

రు. 2500/- వరకు ఆస్తి నిక్కదువ లేక కాకట్టుపెట్టకుండా, స్వదస్తూరి మరియు స్వకీయ జామీనుమీద అప్పులు ఇచ్చుటకు ఏర్పాట్లు చేయబడినవి. సంప్రదించండి. (ఇంగ్లీషు లేక హిందీ.)

Secretary
Finance Board Of India
Model Town Rohtak
(E.P.B)

గోధుమపిండి (హోల్ సేల్)

రు. 15-4-0. 40 శే॥ మణుగు

గోధుమపిండి (రిటైల్)

రు. 16-0-0. 40 శే॥ మణుగు

సంప్రదించండి.

జి. స్టేట్ మిల్స్

సిద్దంబర్ బజార్,
హైద్రాబాద్ - (ద)
ఫోన్ నెం. 5359.

K. P.

పక్షవాతములకు

బ్రహ్మ తైలం

బ్రహ్మ తైలము ★ బ్రహ్మ మందు
తెనాలి ★ మదరాసు-10.

దుర్ముఖ నం॥ ఆశ్వయుజ శు॥ 03. రా. 10-40 పూ॥ భా. ము. 3 37 రా. వ. 1-40 మొ; 3-20 వరకు, (వృశ్చికమాసారంభము)

సేవా త్రివుటి

ఈ విశ్వంనిండా అసంఖ్యాకంగా వస్తునంచయము న్నది. వీటిని సూక్ష్మంగా మూడు భాగములు చేయవచ్చును. సృష్టిని సాధన సామగ్రిగా ఉపయోగించు నీవు నీ చేత సేవింపబడే పరమాత్మ. నీవు, సృష్టి, పరమాత్ములు యేకమే గదా! ఇట్లున్నది సేవా త్రివుటి.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1956 అక్టోబర్ 17

బుధవారము

పైరుల దుస్థితి

కొంతకాలముక్రింద వ్రాసిన ఒక సంపాదకీయములో తెలంగాణ జిల్లాలలోని పైరుల దుస్థితినిగూర్చి ప్రస్తావించియుంటిమి. మొదట మొదలైన కొన్ని జిల్లాలనుండి వచ్చిన వార్తలను ఆ సందర్భమున ఉల్లేఖించుట జరిగినది. అకాల వృష్టి, అతివృష్టి, అనావృష్టి మొదలైన కారణాల వలన యీ సంవత్సరం పంటల పరిస్థితి సంతృప్తికరముగాలేదని మాకు అందిన వార్తల ప్రకారము మేము వివరించియున్నాము. సకాలమున వర్షాలు పడకపోవుట, కాలము గడచిపోయిన తరువాత విపరీతముగా వర్షాలు పడుట మన తెలంగాణాము యొక్క దురదృష్టముగానున్నది. నాగార్జునసాగర ప్రాజెక్టు నిర్మాణము పూర్తియైనచో కొన్ని జిల్లాలకు ముఖ్యముగా నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు యీ యిబ్బంది తొలగిపోగలదు. ఇదే విధంగా గోదావరీ ప్రాజెక్టు నిర్మాణము జరిగినచో పూర్తి తెలంగాణము పాడి పంటలతో నందన వనముగా శోభిల్లగలదు. అయితే ఆ శుభ ముహూర్తమునకు యింకను యెన్నియో సంవత్సరాలు నిరీక్షింపవలసి యున్నది.

వరంగల్ జిల్లానుండివచ్చిన వార్తల ప్రకారము యీ సంవత్సరము ఆ ప్రాంతమున పైరులకు రోగాలవలన తీవ్ర నష్టము కలిగినట్లు వెల్లడియగుచున్నది. నిన్న మా పత్రికలో ప్రకటించినవార్తలో "...మానుకోట, ములుగ్, వరంగల్, పాఖాల, జనగామ మున్నగు తాలూకాలలోని పునానపైరులు, జొన్న, మొక్కజొన్న, వేరుసెనగ, నజ్జపైరులు, పెసరు మొదలగునవి నట్టపుప్పి, యర్రబొమ్మిడి, తాటాకు రోగముల వలన మాడిపోయినవి..... మాగాణి పొలముల పైరులు యర్రబొమ్మ, తెల్లతెగులు, పుల్లి గుత్తుల రోగము, దుంపతెగులు యీ విధమగు తెగుళ్ళవల్ల చాలవరకు మాడిపోయినవి. కొన్ని తాలూకాలలో పది అణాల వంతు; జనగామ, వరంగల్, మానుకోటలలో పూర్తిగా ఆయిదు అణాల వంతు కూడ పంటలు లేలుట కష్టమే..... ధాన్యము కొనుగోలుదారుల పరిస్థితులు చాల కటువుగా పరిణమించినవి. 70-0-0 రూపాయలపల్లా మొదలు 75-0-0 రూపాయలవరకు ధరలుపెంచి సరుకు యిచ్చుట జరుగుచున్నది" అని వివరింపబడినది. ఈవార్త ఆ జిల్లాలోని రైతులయొక్క హృదయవిదారకమగు స్థితిని వర్ణించుచున్నది.

ఇతర జిల్లాలనుండి కూడ మాకు యిటువంటి వార్తలు వచ్చుచున్నవి. పునాస మరియు ఆబిపైరులు రెండును చెడిపోయినప్పుడు రైతుల యొక్క పరిస్థితి యెట్లుండునో వేరుగా వివరించవలసిన అవసరములేదు. తెలంగాణంలోని రైతులకు యీ రెండుపంటలు అతి ప్రధానమైనవి. ఆ పంటలే చెడిపోయినప్పుడు యీ సంవత్సరము ఆహారపరిస్థితి మరియు రైతుల ఆర్థిక పరిస్థితి చాల చెడిపోయినదని స్పష్టం కాగలదు. ప్రభుత్వము పంటల దుస్థితిని గమనించి, రైతుల పరిస్థితిని పరిశీలించి కావలసిన సహాయము వారికి లభింపజేయుట అవసరము. ఈ పరిస్థితివలన పెరుగుచున్న ధరలను, అందువలన ప్రజలలో వ్యాపించుచున్న ఆందోళనను కూడ ప్రభుత్వము గమనించి తగు చర్యను తీసికొనవలసి యున్నది.

సురవరం ప్రతాపరెడ్డి స్మారక పోటీఫలితాలు

హైద్రాబాద్ అక్టోబర్, 16

ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో సురవరం ప్రతాపరెడ్డి స్మారక పోటీలు అక్టోబర్ 12వ తేదీన జరిగి నిజాం కళాశాలకు చెందిన బల్వంతరెడ్డి ప్రథమబహుమానము సి-హెచ్- కాళయ్య (న్యాయకళాశాల రాత్రి తరగతులు) ద్వితీయబహుమానము ఎన్నికయినారు.

యమునానదినీటిమట్టం తగ్గుదల

ఉత్తర ప్రదేశ్‌లో గంగా, యమునానదుల వరదలవల్ల తీవ్ర నష్టం

న్యూఢిల్లీ, అక్టో 16

యమునానది వరదలు నేటి ఉదయం తగ్గుముఖం పటినవి. ఉదయం 10 గంటలకు నదినీటి మట్టం 677.3 అడుగుల నుండి 676.9 అడుగులకు తగ్గిపోవడంతో సివిల్ మరియు మిలటరీ అధికారులకు చాల సంతృప్తి కలిగింది.

యు. పి. వరదలు

లక్నో, అక్టో 16: యమునా, గంగానదుల వరదలకు ఉత్తరప్రదేశ్‌లో చాలఆస్తి, జననష్టం సంభవించినట్లు తెలుస్తున్నది.

మోడీనగర్ నుండి మీరట్‌కు గల మెయిన్‌రోడ్డు 5 అడుగుల లోతున నీటిలో మునిగిఉన్నది. రోడ్డు కిరువైపులా సుమారు 100 గ్రామాలు మునిగిపోయినవి. 4,000మంది గ్రామస్తులు తమ గృహాల్ని విడిచి పెట్టవలసి వచ్చింది. ఆ యా గ్రామాలకు ఆహారం, తడిసిన ముఖ్య పదార్థాలు బోటులద్వారా సరఫరా చేయబడుతున్నవి. నిన్నటినుండి వరదనీరు తగ్గిన గ్రామాలు చేరి ఉన్నవి.

బిలభుజా పట్టణం మిగతా ప్రపంచంతో వేరుచేయబడి ఉంది. గంగాతీరంలోని గఢ్రుక్తేశ్వర్ వద్దగల గ్రామాలన్నీ కాళీ చేయబడినవి.

సహారన్‌పూర్ జిల్లాలో గంగా, యమునానదుల వరదలవలన పంటలకు విశదీకరమయిన నష్టం సంభవించినది.

మునఫర్‌నగర్ వద్ద గంగానది నీటి మట్టం తగ్గుముఖం పట్టినది.

బెర్లిన్‌లో భారతీయ వస్తువుల విక్రయం

ప్రదర్శనం ఏర్పాట్లు

బెర్లిన్, అక్టోబర్ 16

భారతీయ కుటీర పరిశ్రమల శాలువా వస్తువుల అమ్మకాన్ని విస్తృతీకరించడానికాను ఢిల్లీలోని భారతకళాకేంద్రం వచ్చేనెలవచ్చు బెర్లిన్‌లో ఒక పెద్ద ప్రదర్శనాన్ని ఏర్పాటు చేస్తుందని తెలుస్తున్నది.

ఆ రెండువారాల ప్రదర్శనంలోనూ పిల్లు, ప్రత్తిబట్టలు, కార్పెట్టు, దంతపు వస్తువులు, లోలుసామగ్రికూడ అమ్ముబడుతాయని ఆకేంద్ర అధిపతి శ్రీ వి-ఎన్-గుప్త అన్నారు.

అక్టోబర్ 31న బూర్గుల మంత్రివర్గం రాజీనామా

గవర్నరుగా త్రివేదీయే ఉంటారట: నిజాం పత్రికను స్థాపించేవైనం

హైద్రాబాద్, అక్టోబర్ 16

శ్రీ బూర్గుల రామకృష్ణారావు నాయకత్వంలోగల హైద్రాబాద్ మంత్రివర్గం రాష్ట్రవిభజన జరగడానికి ఒక రోజు పూర్వం అక్టోబర్ 31వ తేదీన రాజప్రముఖ్ నిజాంకు తన రాజీనామాను సమర్పిస్తుందని తెలుస్తున్నది.

నిజాం నవంబర్ 1 నుండి తన రాజప్రముఖ్‌గిరీని కోల్పోతారు. ఆంధ్రగవర్నర్ శ్రీ సి.ఎం. త్రివేదీయే ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా కూడ ఉంటారని యిప్పుడు స్పష్టపడింది.

నవంబర్ 1 నుండి తనవద్ద పని చేయ నవసరంలేదని ప్రభుత్వంనకు కూర్చిన తనఉద్యోగులకు రాజప్రముఖ్ తెలియజేశారట. ఆఉద్యోగులలో ఇద్దరు గజిటెడ్ అధికారులు నలుగురు గుమాస్తాలు ఉన్నారు. వారు ప్రభుత్వంలోని తమ పాతపదవులకు వెడుతారు.

72 ఏండ్ల వయస్సుగల నిజాం యిక సాహితీరంగంలో తనశాలాన్ని వినియోగిస్తారని, ఒక పత్రికను స్థాపిస్తారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది. (యు-పి-ఐ)

పరదల బీభత్సం

మీరట్ జిల్లాలో 13 మరి మృతి

న్యూఢిల్లీ, అక్టో 16

యమునానది వరదనీరు 677.3 అడుగులమట్టానికి వచ్చినది. నేటి తెల్లవారుజామునకూడ అదేమట్టం ఉన్నది.

జిల్లామేజిస్ట్రేటు పత్రికావిలేఖరులతో మాచ్చటిస్తూ వరద నీటి మట్టం కొంత తగ్గుముఖం పట్టినదన్నారు-

బ్రిడ్జిపైనుండి ఎక్కువగా రవాణాలు జరగకుండా కంట్రోలుఅధికారులు నేడు నిరోధించారు- ధైర్యమును ఆగ్రామీదుగా నడిపారు.

సుమారు ఒకటిన్నరలక్షల మంది ప్రజలు తమతమయిండ్లను కాళీ చేశారు- వారు అధికారులు సమకూర్చిన రిలీఫ్ సుడారాలలోగాని, ఎర్రకోటమందున్న స్థలంలోగాని కాళీస్థల్ గేటువద్దగాని ఉంటున్నారు.

పాత మరియు కొత్తఢిల్లీలను రక్షించే ముఖ్యమైన కట్టలుమాత్రం దృఢంగా నే ఉన్నవి- అయితే కశ్మీర్ బాగ్ ను సంరక్షించడానికి నిర్మింపబడినకట్ట నేటిఉదయం చీలిపోయేమూపనల్ని కనబర్చినది. ఐతే నకాలానికి మిలటరీసహాయం లభించడంవలన అది సరిచేయబడినది. ఇతరకట్టలుకూడ నాలుగడుగులఎత్తుకు నిర్మించబడినవి.

సోనిపేట తాలూకాలోని జాంటి కట్ట తెగిపోవడంవలన 30 వేలమంది ప్రజలు నివసించే 20 గ్రామాలు మునిగిపోయినవి- అయితే వారంతా ముందే గ్రామాల్ని కాళీచేయడం వలన ప్రాణనష్టం కలుగలేదు.

గ్రాండ్‌ట్రంక్‌రోడ్డులోని కొన్ని భాగాలకు గండ్లుపడి వరదలవలన మునిగిపోయినవి-

యమునా, హిండన్ నదులమధ్య 8 గ్రామాలు పూర్తిగా నీటమునిగిపోయినవి-

వరదలవలన కలిగిననష్టం ఎంతో ఈదశలో అంచనావేయడం సాధ్యం కాదు. ఖరీఫ్‌పంట చాలావరకు నాశనమయిందని తెలుస్తున్నది. అక్టోబర్‌లోవర్షాలుకురవారంరోజుల క్రితం ప్రారంభమైనప్పుడు అవి వచ్చే రబ్బీపంటకు ప్రయోజనంకల్గిస్తాయని అందరూ అనుకొన్నారు- కాని యిప్పుడు వరదలు వారికినిరాశను కలిగించాయి.

రైళ్ళ రాకపోకలకు అవరోధం

అధిక వర్షాలవలన నార్తర్న్ రైల్వేలోని పాలుగుసెక్షన్లలో రైళ్ళ రాకపోకలకు అవరోధం కలిగినట్లు నేడిక్కడ అధికారికంగా ప్రకటించబడింది-

ఢిల్లీ, ఘాజియాబాద్‌ల మధ్యనున్న యమునానది వంతెనకూడ త్యానింగర్ల ప్రయాణానికి సురక్షితమయినదికాదని ప్రకటించబడింది-

కొన్ని రైళ్ళమార్గాలు మార్చబడినవి.

వరదలవలన మరణాలు

లక్నో, అక్టో 15: హిందన్‌నదీ తీరానగల భికన్‌పూర్ గ్రామంలో వరదలవలన నలుగురు చనిపోయారు

మీరట్ జిల్లాలో వరదలకు 13గురు చనిపోయినట్లు తెలుస్తున్నది.

విశ్వసుందరిగా జర్మనీ యువతి ఎన్నిక

లండన్, అక్టోబర్ 16

జర్మనీసుందరిగత రాత్రియొక్కడ జరిగినఅంతర్జాతీయసౌందర్యపోటీలో విశ్వసుందరిగా ఎన్నికైనది. అమెరికాసుందరికి ద్వితీయస్థానంవచ్చింది.

జనరల్ ఫ్రాంకో రాజీనామా?

ఆలోచిస్తున్నటుల వార్తలు

మాడ్రిడ్, అక్టో 16

స్పెయిన్ రాజ్యఅధిపతి జనరల్ ఫ్రాంకో తమపార్టీ నాయకత్వానికి ప్రభుత్వ అధిపత్యానికి రాజీనామా ఇవ్వడానికి ఆలోచిస్తున్నాడు- స్పెయిన్‌లోగల ఒకేఒక చట్టబద్ధమైన రాజకీయపక్షం ఫాలాంజ్‌కు ఈతను నాయకుడు. అభిజ్ఞవర్గాలు ఇతను సైనిక అధిపతిగా ఉంటూ ప్రభుత్వం మరియు తమ రాజకీయపక్షపు నాయకుల జామినేట్ చేస్తూ ఉండగలడని సూచిస్తూ ఉన్నవి.

చరిత్రపుటలలో నూతన రూపాన్ని పొందుతున్న హైకోర్టు

హైద్రాబాద్ హైకోర్టు గత నలుబదేండ్ల చరిత్రలోని ముఖ్యాంశాలు

హైద్రాబాద్, అక్టో 16

గడచిన తొంబదిరెండు సంవత్సరాలనుండి న్యాయాన్ని నిర్వహిస్తూ వివాదాల పరిష్కరిస్తున్నట్టిహైద్రాబాదు హైకోర్టు నవంబర్ మొదటి తేదీతో పూర్వఅస్తిత్వాన్ని కోల్పోయి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుగా రూపొందుతున్నది.

హైకోర్టు బిల్డింగు విస్తరింపబడి 15 మంది జడ్జీలకు మరియు ఉద్యోగబృందానికి వసతి కల్పింపబడగలదు.

ఒకరాష్ట్రంలోని న్యాయవిధానం అక్కడి నాగరికత అభివృద్ధులు ఏస్థాయిలో ఉన్నాయో ప్రస్ఫుటం చేయగలదు. హైద్రాబాద్ రాష్ట్రంలో కార్యవర్గ న్యాయశాఖలు బ్రిటిష్ ఇండియాలోకన్నా ముందుగానే విభజించబడినవి. నేరస్తులను మానవత్వదృష్టిలోవిచారించి శిక్షలు వేయడంలోనూ ఈ న్యాయస్థానానికి ప్రత్యేకతకలదు. ఇక్కడ మరణదండన అంటూఉన్నా అది లాంఛనప్రాయమేకాని అట్టిశిక్ష ఎవరికీ వేయబడేదికాదు. హైద్రాబాదురాష్ట్రం భారత దేశంలో సమైక్య పరచడంతో స్టేట్ ప్రీవి కౌన్సిల్ రద్దుచేయబడినది.

హైకోర్టు ప్రస్తుతబిల్డింగు 1935 లో మార్చబడినది- ఇది నాలుగు సంవత్సరాలలో రు. 20 లక్షల ఖర్చుతో నిర్మింపబడినది- ఇప్పుడో ఇది రెండుకోట్ల విలువ చేస్తుంది- ప్రస్తుత నిజామే 1925 లో దీనికి ప్రారంభోత్సవం చేశారు-

ఈ హైకోర్టు పుట్టుపూర్వోత్తరాల చెప్పాలంటే 1821లో నవాబ్ మునీరుల్‌ముల్క్ హైద్రాబాద్‌నగరంలో ఒక కోర్టును స్థాపించాడు- అదే దీనికి నాంది- తర్వాత ఇది దీవానిబుజుర్గ్ లేక హైకోర్టుగా మార్చబడి సివిల్ మరియు క్రిమినల్ కేసులు విచారింపబడేవి-

1893లో రాజా చందూలాల్ ప్రధానిగాఉన్నప్పుడు అదాలత్ ఫవుజదారీఅనే కొత్తకోర్టు ఏర్పరచబడినది- 1845లో సిరాజుల్ ముల్క్ రాష్ట్ర న్యాయవిధానంలో చాలా మార్పులు ప్రవేశపెట్టారు-

1853లో సర్ సాలార్ జంగ్ ప్రధానియయినప్పుడు పిల్లలఅమ్మకం కాలవ్యభిచారాన్ని నిషేధిస్తూ ఉత్తర్వులు చేయబడినవి- ఇకను దొంగతనాలు తడిసరనేరాలను అణచి శాంతిభద్రతల ఏర్పరచడానికి ఎక్కువ కృషిచేశాడు-

1884లో హైకోర్టు ఏర్పరచబడినది- దీనికి దీవానిబుజుర్గ్ ఫవుజదారీ బుజుర్గ్ జిల్లాలలోనికోర్టులు ఇచ్చేతీర్పులపై అపీల్ చేసుకొను అధికారం ఇవ్వబడినది- 1926లో ఇప్పటి నిజాం దీనికి రాయల్ చార్టరును మంజూరుచేశాడు- గత నలుబదినంవత్సరాలలో హైకోర్టు నేటి స్థితికివచ్చినది- పోలీసుచర్యతర్వాత హయిదరాబాదు హైకోర్టు సుప్రీంకోర్టు అధికారంకిందికి వచ్చినది- 1022 హయిదరాబాదు రాష్ట్రమందు న్యాయ కార్యవర్గశాఖలు వేరుచేయబడినవి- అప్పుడు నవాబ్ మిర్జాయార్ జంగ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగాఉండెను- న్యాయ కార్యవర్గశాఖల విభజనానంతరం నియమింపబడిన తొలి ప్రధాన న్యాయమూర్తి మహమద్ ఫజలుల్లా తుది ప్రధాన న్యాయమూర్తి శ్రీనత్‌రావు వల్మీకర్.

కుటీరపరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వ సహాయం అవసరం

భారీ పరిశ్రమలకు, కుటీర పరిశ్రమలకు పోటీ ఉండకూడదని శ్రీ భట్టు ఉద్ఘాటన

పూనా, అక్టో 16

భారతదేశంలోగల కుటీర పరిశ్రమల ఉత్పత్తి, అందు పనిచేయు కార్మికులకు లభించుచేతనాలు చాల సమంజసంగా ఉన్నాయనీ, భారతదేశంలో కుటీర పరిశ్రమల విస్తృతికి అనుకూల వాతావరణంకలదనీ బొంబాయి రాష్ట్ర ఆర్థిక సహకారసంస్థ మానేజింగ్ డైరెక్టర్ శ్రీఆర్-యస్-భట్టు నేడు విలేఖరులగోష్ఠిలో ప్రస్తావించారు.

కుటీరపరిశ్రమలు అభివృద్ధిపొందాలన్న, వాని ఉత్పత్తి విధానం భారీ పరిశ్రమలు ఉత్పత్తిచేయు వస్తువుల దాయంనుండి బేరమించుకోవాలని శ్రీ భట్టు అన్నారు- శ్రీ భట్టు కుటీర పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం ఆర్థికసహాయం చేయాలని అభ్యర్థిస్తూ ఇంకా ఇలా అన్నారు.

"కుటీర పరిశ్రమలు నేడు దేశపు నలుమూలల్లో వ్యాపించిఉన్నా అభివృద్ధి అంతగా పొందలేకపోతున్నాయనడానికి కారణం వాటికి ప్రభుత్వం ఇతోధికంగా ఆర్థికసహాయం చేసి ఆదుకొనలేకపోతున్నది- ఆర్థిక మాంద్యతయేగాక విదేశ ప్రాంతాల నుండికూడ కుటీరపరిశ్రమల పురోభివృద్ధి కవనరములను ఇతర సహాయ సహకారాలు లభించడంలేదు- కుటీర పరిశ్రమల అభివృద్ధికి నిరోధకంగా పరిణమించి ముఖ్యవిషయాలు ఆర్థిక మాంద్యత, ప్రభుత్వ నిరాదరణ, విదేశీ సహాయలోపం, సుడి సరుకులలోటు, సక్రమ మార్కెటింగు పద్ధతుల విషయవివేచనా శూన్యం, సాంకేతికలోపం ప్రజలకారణలు- కుటీరపరిశ్రమలఅభివృద్ధికిపోర్డుపొందే పథకసంఘం చక్కని సలహాఇచ్చింది- దానిప్రకారం కుటీర పరిశ్రమలకు ఆర్థికసహాయం చేయడం, అప్పులు ఇప్పించడం మొత్తం ప్రోగ్రాములోఒక భాగంగా చేరాలి- వీటితో పాటు సక్రమ మార్కెటింగ్ పద్ధతులు, సముచిత సాంకేతికసహాయం- మంచి సరుకుల ఉత్పత్తి మొదలగు అంశాలపై సరియైన పర్యవేక్షణ ఉండాలి- ఇవన్నీ అన్యోన్యంగా ఒకదానితో మరొకటి సంబంధం కలిగి ఉన్నవని శ్రీ భట్టు ఉద్ఘాటించారు-

నూతన ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా హైద్రాబాద్ అడవుల చీఫ్ కన్సర్వేటర్ రాయ్ చౌధరీ రాయ్ ఇదే హామీతో ఉండగలరు-

ఇండియా పురోగమనం

అట్లీ ప్రశంస

మద్రాసు, అక్టో 16

బ్రిటిష్ మాజీప్రధాని అట్లీ నిన్న యిక్కడ తనకు తనభార్యకు యివ్వబడిన పౌరసన్మానానికి సమాధానం చెబుతూ ఇండియాలో జరిగిన అనరల్ ఎన్నికలు మొత్తం ప్రపంచ చరిత్రలో ఎన్నడూ జరగనంతటి పెద్దఎత్తున జరిగిన ఎన్నికలని వ్యాఖ్యానించారు.

భారతదేశ పురోగమనం విషయంలో ఇది చాల ముఖ్యమయిన ఘట్టమని ఆయనన్నారు.

భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందిన తరువాత చాల పురోగమించినదని ఆయనన్నారు- ఇది తనకెంతయ సంతోషాన్ని కలిగిస్తున్నదన్నారు-

"మీ పంచవర్ష ప్రణాళిక విజయానికి మేముఎదురుచూస్తున్నాం" అనికూడ ఆయనన్నారు-

ప్రాచీన లిఖిత పత్రాల ప్రచురణ

న్యూఢిల్లీ, అక్టోబరు 16

కాళపత్ర గ్రంథాలు, ప్రాచీన లిఖిత పత్రాలలో ముఖ్యమయిన వాటిని ప్రచురించడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది- ఆ పత్రాల ప్రచురణకు సంబంధించిన వివిధ విషయాలపై ఒకప్రత్యేక ఉపసంఘం కొన్ని సూచనలు చేసింది-

ప్రచురణ కొరకు కొన్ని ముఖ్యమైన లిఖిత పత్రాలను ఎన్నిక చేయవలసినదిగా కొందరు లైబ్రేరియనులను క్యూరేటర్లను కోరడమయినది- రాష్ట్రప్రభుత్వాలు కూడా ఈ విషయంలో కృషిచేయగలవు- సంస్థల నుంచి, వ్యక్తులవద్దనుంచి వచ్చే సూచనలు పరిశీలించబడగలవు-

పిడుగుపాటుకు బాలికమృతి

ఝాన్సీ, అక్టోబర్ 16

సోమవారంనాడు హమీరీ గ్రామములో పిడుగుపడి ఒకహరిజనబాలిక చనిపోవడం, ఆమెతండ్రి గాయపడటం జరిగింది. రెండుఎద్దులకు కూడ షాక్ తగిలింది.

బొంబాయి ప్రభుత్వంపై అవిశ్వాసం

ప్రతిపక్ష తీర్మానానికి ఓటమి

బొంబాయి, అక్టో 16

బొంబాయి ప్రభుత్వంపై ప్రతిపక్షం తెచ్చిన అవిశ్వాస తీర్మానాన్ని పెద్ద మెజారిటీతో నేడు బొంబాయి శాసనసభ త్రోసివేసింది.

ఇటీవల బొంబాయిలో జరిగిన కలతల సందర్భంగా జరిగిన పోలీసు కాల్పులను దర్యాప్తుచేయించడంలో ప్రభుత్వం విఫలమైనదనే కారణంగా ఈ అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించబడి, చర్చ జరిగింది.

తీర్మానానికి అనుకూలంగా 33, ప్రతికూలంగా 234 ఓట్లు వచ్చినవి.

రెండువిధాల పనికి వచ్చే కెమేరా

హాలీవుడ్, అక్టోబర్ 16

ఆల్లెన్ బి డ్యూమాంట్ లేబొరేటరీస్‌వారు తయారుచేసిన టెలివిజన్ మూవీ ఇంట కెమెరా చలనచిత్ర నిర్మాతలకు, టెలివిజన్‌ఫిలిం నిర్మాతలకు ఇక్కడప్రదర్శించబడుతున్నది. ఈ కొత్త కెమెరాను ఎలెక్ట్రానికామ్ అని పిలుస్తున్నారు. ఫిలిములు, టెలివిజన్ కార్యక్రమాలు రెండింటి నిర్మాణ వ్యయాలలోను దీని వల్ల చాలా కలిసిరావచ్చునని డ్యూమాంట్ కంపెనీవారన్నారు. ఫిలింతయారైనప్పుడు పరిగా ఎలా కనుపిస్తుందో చిత్రనిర్మాత ముందుగానే కనుగొనడం ఈకెమెరావల్ల సాధ్యపడుతుంది. చలనచిత్ర నిర్మాణ దృశ్యాల నిర్మాణం జరుగుతూ వుంటే వాటిని స్టూడియో టెలివిజన్ సెట్టుపైనతడు గమనించ గలడు.

కాంతం పెనిమిటి 'చిత్రాంగిదాను' డయ్యాడా?

జగిత్యాల సాహితీ సమితి ద్వితీయ వార్షికోత్సవ విశేషాలు

జగిత్యాల, అక్టో 14

జగిత్యాల సాహితీసమితి ద్వితీయ వార్షికోత్సవములు ఈనెల 9,10,11 తేదీలలో జరిగినవి- 9వ తేదీరాత్రి 'పొండవోద్యోగ విజయములు'ను నాటకము జనరంజకముగ ప్రదర్శింపబడినది.

మరునాడు ఉదయం జరిగిన సమావేశములకు శ్రీ మునిమాణిక్యం నరసింహారావుగారు అధ్యక్షత వహించారు- శ్రీ గౌతమరావుగారు గంభీరోపన్యాసమును గావిస్తూ సంస్కృత భాషా ప్రాశస్త్యమునుగడించుచు కొన్ని సమస్యలందు భావప్రదర్శనమున కది అవసరమనిరి- ఇందుల కుదాహరణముగా శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి 'రామాయణ కల్పవృక్షము'లోని పద్యములను చూపిరి. సంస్కృత భాషనుపయోగించుట దూష్యము కాదనిరి- సంస్కృత భాషలేనిది ఆంధ్రభాష లేదనిరి. శ్రీ మునిమాణిక్యంగారు, శ్రీ గౌతమరావుగారితో సంస్కృత భాషలేనిది ఆంధ్రభాష లేదను విషయమున నేకీభవించిరి- కాని రచనలో నుపయోగించు పదములు సులభముగా బోధపడునట్టివిగా నుండవలెననిరి- దక్షిణాదిభాషా ద్రావిడులనుటకు అనేక కారణములు ఉన్నవని ఆవాదమును అంతతేలికగా త్రోసివేయరాదనియు చెప్పిరి- ఆరోజు సాయంకాలము శ్రీ మామిడిపల్లి సాంబయ్యగారి అధ్యక్షతక్రింద శ్రీమునిమాణిక్యంగారు హాస్యరచనను గూర్చిమాట్లాడిరి- హాస్యోత్పత్తివిధానమును విశదపరిచి చక్కని ఉదాహరణములనుచూపి సభికులను కడుపుబ్బనవ్వించిరి- హాస్యరచన చాలకష్టమైనదనియు, శబ్దప్రయోగమువలనయుత్పత్తియగు హాస్యముత్తమమైనది కాదనిరి- సంస్కృత వాఙ్మయములో ఉన్నతమైన హాస్యము లేదనిరి.

11వ తేదీ ఉదయం తిరిగి సమావేశము ప్రారంభమయ్యెను. ఈసభకు డా॥పుట్టపర్తి శ్రీనివాసాచార్యులుగారు అధ్యక్షత వహించిరి- శ్రీ కె-అప్పారావుగారు నాట్యకళనుగూర్చి మనోజ్ఞమైన ఉపన్యాసమొనర్చిరి- తర్వాత ఆచార్య దివాకర్ల వెంకటావధానిగారు "శ్రీ నాథుని కవిత్వము" అను శీర్షికపై మాట్లాడి కాశీఖండము మొదలగు గ్రంథములలోని పద్యములను దాహరణములకొరకు పదివిరి- డా॥పుట్టపర్తి శ్రీనివాసాచార్యులుగారు 'శిల్పకళ'నుగూర్చి ఉపన్యసించుచూ 'అజంతా ఎల్లోరాల' ప్రాశస్త్యమునుగూర్చి తెలిపిరి- తిరిగి మధ్యాహ్నము 3గం॥లకు సాహితీసమితి అధ్యక్షులుగా డా॥ ధర్మారావుగారు సిద్ధిపేటకు బదిలీయైన సమితిసభ్యులువారికి ఒక తేనీటి విందొనర్చి వీడ్కోలు పత్రమును సమర్పించిరి- తర్వాత ప్రభుత్వోన్నత పాఠశాలపక్షమున విద్యార్థులు కవి పండిత నటకులనుసన్మానించిరి- కార్యదర్శి, మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తియైన శ్రీ పి- రాజమన్నారు, శ్రీ పద్మభూషణ మాడపాటి హన్మంతరావు పంతులుగారల సందేశములను సభ్యులకు వినిపించిరి- తర్వాత 'పద్మశ్రీ' శ్రీస్థానం నరసింహారావుగారు 'పాత్రధారణ, శ్రీశాస్త్రాభినయము'పై ప్రసంగించిరి- శ్రీ సి- నారాయణరెడ్డిగారు పాలకు రికి సోమనాథుని కవిత్వమునుగూర్చి ఉపన్యసించిరి- గారన ద్వయద కవిత్వములోని మెరుగులనేరితిక్కన కవిత్వముతో వానినిపోల్చిరి- శ్రీ సి- నారాయణరెడ్డిగారు తర్వాత అందిన కవి సమ్మేళనమునకు అధ్యక్షత వహించిరి- దివాకర్ల వెంకటావధాని, వె- గౌతమరావు, కృష్ణశాస్త్రులు, మామిడిపల్లి సాంబయ్యగార్లు ఇందులో పాల్గొనిరి- రాత్రి 'సారంగధర' నాటకమును ప్రదర్శించిరి- 'పద్మశ్రీ' శ్రీ స్థానం నరసింహారావుగారు 'చిత్రాంగి' పాత్రచిత్రణ దృశ్యముగ నటించి ప్రేక్షకులనురంజింపజేసిరి- శ్రీ మునిమాణిక్యం, నరసింహారావుగారు రాజరాజ నరేంద్రుని పాత్రను సామర్థ్యముతో నటించిరి- రచయితగా, ఉపన్యాసకుడుగా ఆంధ్రులకు చిరపరిచితుడైన శ్రీ మునిమాణిక్యంగారు నటకుడుగా తెలుగువారికి ప్రత్యక్షమైరి- సాహితీ సమితి సభ్యులలో నాకడైన శ్రీ డా॥ కె-దక్షిణామంతులుగారు సమితిద్వారా శ్రీ స్థానంవారికి, శాస్త్రిగారికి రెండు బంగారపు ఉంగరములు బహూకరించిరి- ఇదిగాక సమితివార్షికోత్సవములకు ప్రతి సంవత్సరము వందరూపాయలిచ్చుటకు వాగ్దానముచేసిరి- సమితి ఉపాధ్యక్షులు శ్రీ శ్యామసుందర రామకృష్ణయ్యగారు డాక్టరుగారి నభినందించిరి- కార్యదర్శి వి- రాధాకృష్ణమూర్తిగారి అభినందనములతో కార్యక్రమములు దిగ్విజయముగా ముగిసెను.

కార్మికులజీతాలు

ఎన్నడూలేనంతగా పెరుగుదల

వాషింగ్టన్, అక్టోబరు 16

సెప్టెంబరు నెలలో అమెరికన్ ఫ్యాక్టరీ కార్మికుడు ఒక నికి జీతం గంటకొకటికి 2 డాలర్లు మించినదని అమెరికా కార్మిక, వాణిజ్యకార్యాలయాలు ప్రకటించాయి. అమెరికన్ కార్మికులజీతాలు మరెన్నడూ ఇంత హెచ్చుగా లేవు.

ఇదే సమయంలో, నిరుద్యోగుల సంఖ్య 20 లక్షలకంటె తక్కువకావడం, 660 లక్షలమందికిపైగా ఉద్యోగాలలో వుండడం జరిగింది.

పైనతెల్పిన రెండుకార్యాలయాలు చేసిన సంయుక్త ప్రకటనలో, సెప్టెంబరులో కార్మికుల జీతాలు సగటున వారం వొకటికి 81 డాలర్లు అనీ, తద్విపరీతంగా ఇంతకు ముందు శిఖరస్థాయినందుకున్న వారం వొకటికి 80 డాలర్ల జీతాన్ని ఇది మించినదనీ పేర్కొనబడింది.

సెప్టెంబరు నెలలో నగటున వారం జీతం ఒక సంవత్సరం క్రిందటిజీతం కంటె 3 డాలర్ల 29 సెంటులు, ఆగస్టులోకంటె 1 డాలరు 40 సెంటులు హెచ్చువుంది.

మొత్తం ఉద్యోగుల సంఖ్య సాధారణంగా ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో తగ్గిపోతూ వుంటుంది. ఎందుకంటే, నెలవు దినాలలో ఉద్యోగాలలో చేరి పనిచేసే విద్యార్థులు ఈ నెలలో వెళ్ళిపోయి తిరిగిస్కూళ్ళలో చేరుతూవుంటారు. కార్మిక-వాణిజ్య కార్యాలయాల ప్రకటనద్వారా ఈ విషయం వ్యక్తమైంది. అయినప్పటికీ ఉద్యోగాలలో వున్నవారి మొత్తం సంఖ్య, సంవత్సరం క్రిందటి సంఖ్యకంటె సుమారు 13,00,000హెచ్చుగా వుంది.

కొత్తపంజాబ్ వ్యవహారాలు

హోంమంత్రి పంత్‌తో పంజాబ్, పెప్సు నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, అక్టో 16

ఉభయ ముఖ్యమంత్రులు శ్రీ ప్రతాప్‌సింగ్ కైరన్, బ్రిజ్‌భాన్‌లతో సహా పంజాబ్, పెప్సులకు చెందిన ప్రముఖ నాయకులు నిన్న సాయంత్రం 3 గంటలకు హోంమంత్రి పండిట్ పంత్‌తో చర్చలు జరిపారు. ప్రాంతీయ కమిటీలకుగాను నూతన పంజాబ్ సరిహద్దుల్ని నిర్ణయించడానికి వారు ప్రయత్నిస్తున్నారు.

సమావేశం తిరిగి నేడుకూడ జరిగింది.

నరోత్తంమంత్రివర్గరాజీనామా ఆమోదం

కాంబోడియన్, అక్టో 16

కాంబోడియారాజు ప్రిన్స్ నరోత్తం సిహనాక్ మంత్రివర్గ రాజీనామాను ఆమోదించారని కాంబోడియా రేడియో ప్రకటించినది.

మలేరియా నిర్మూలన పథకం

ప్రపంచఆరోగ్యసంస్థ ఆగ్నేయ ఆసియా సంఘంచే ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబరు 16

1956 కి 1961 కి మధ్యకాలంలో మలేరియాను నిర్మూలించడం కోసం తయారు చేసిన ఒక కొత్త ప్లానును, ప్రపంచ ఆరోగ్య సంస్థ కార్యాలయం ఆగ్నేయఆసియా ప్రాంతీయసంఘం ఆమోదించింది.

1958 లో ఆగ్నేయ ఆసియాలో 180 కి పైగా నిర్దిష్టమైన ఆరోగ్య కార్యక్రమాలను అమలు జరపడానికి ఇతర కార్యక్రమాలకు మొత్తం సుమారు 70 లక్షల డాలర్లు వ్యయపరచాలని బడ్జెట్టుకు కూడా ఈ సంఘంవారు అనుమతించారు.

ఆగ్నేయ ఆసియాలో అమలు జరుపగల 18 కార్యక్రమాలలో ఒక శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పాలనేది కూడా వుంది. దీనిలో ట్రకోమా, మశూచి, క్షయవ్యాధులకు చికిత్సచెయ్యడం గురించి ఆరోగ్య ప్రచారకులకు శిక్షణ యిస్తారు.

ఈ ప్రాంతీయ కార్యక్రమాలకు ఖర్చుపెట్టే బడ్జెటుభేదం, ప్రపంచ ఆరోగ్యసంస్థ బడ్జెటునుంచి, అంతర్జాతీయ శిశు సంక్షేమ నిధినుంచి, సాంకేతిక సహాయ కార్యక్రమాలనుంచి, ఐక్యరాజ్యసమితి ప్రత్యేక సంస్థల నుంచి వస్తుంది. తమతమ దేశాలలో ఈ సందర్భంగా అమలుజరిగే కార్యక్రమాలకు ఆయా ప్రభుత్వాలు విరాళాలు యిస్తాయి.

...—

తమిళఅరుసుకజిగం ప్రత్యక్షచర్య

పలుచోట్ల 40 మంది అరెస్టు

మద్రాసు, అక్టో 16

ఆంధ్ర- మద్రాసు సరిహద్దు వివాదాల పరిష్కారానికి తక్షణం సరిహద్దుకమీషన్ నియామకాన్ని కోరుతున్న తమిళ అరసు కజగం నిన్న ప్రత్యక్షచర్యకుపూనుకొని అనేక ప్రాంతాలలో రైళ్ళు ఆపడం, కార్యాలయాలముందు పికెటింగ్ జరపడం ప్రారంభించింది.

నేడు యీ ప్రత్యక్షచర్య నందర్భంగా 40 మంది కజగం బాలంటీర్లు అరెస్టయ్యారు. నగరమంతటా నేడు తమిళనినాదాలతో తీరేగింపులు జరిగాయి. సేలంలో అన్ని చోట్లకన్న ఎక్కువమంది 19 మంది అరెస్టయ్యారు. యీ ప్రత్యక్షచర్య ఈపేళ సేలం, కుంభకోణం, తిరుచునాపల్లి, తిరువరూరు, కోయంబత్తూరు మున్నగుచోట్ల సాగింది.

తమిళప్రాంతాలను తాము వదలుకోమంటూ వాలంటీర్లు వీధులల్లో తిరిగారు.

జనరల్ అసెంబ్లీకి భారత ప్రతినిధి వర్గం

శ్రీ కృష్ణ మీనన్ నాయకత్వంలో

న్యూఢిల్లీ, అక్టో 15

నవంబర్ 12 నుండిన్యూయార్క్‌లో జరుగనున్న ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 11 వ సమావేశానికి వెళ్ళే భారత ప్రతినిధి వర్గానికి పోర్టుఫోలియోలేని 'భారత మంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ నాయకత్వం వహిస్తారు.

మిగిలిన ప్రతినిధులు కైరోలోని భారత రాయబారి ఆలియావర్జంగ్, సుప్రీం కోర్టు అడ్వకేట్ శ్రీ జి ఎస్. పాఠక్, ఐక్యరాజ్య సమితిలో శాశ్వత భారత ప్రతినిధి శ్రీ అర్థర్‌లాల్, పాటియాల మహారాజు-

ప్రత్యామ్నాయ ప్రతినిధులు శ్రీ జె. డి సౌజా, ఆర్- వెంకట్రామన్- ఎం. పి; కొత్త రాఘు రామయ్య, ఎం. పి; ఎం. గోపాల మీనన్ శ్రీమతి జరినా.

పార్లమెంటరీ సలహాదార్లు: ఎస్. ఎస్. అన్సారీ ఎం. పి., డా॥ రఘువీర్‌సింగ్ ఎం. పి., ఎస్. వి. రామస్వామి ఎం. పి; దిగ్విజయ నారాయణసింగ్, ఎం. పి.

న్యాయ సలహాదారుడు మద్రాసు అడ్వొకేట్ ఆర్. వి. నారాయణన్-

ఈ ప్రతినిధి వర్గ ప్రధాన కార్యదర్శి విదేశాంగ శాఖ డివ్యూటీ కార్యదర్శి శ్రీ టి. జె. నటరాజన్.

సలహాదారులు: శ్రీ సి. ఎల్. పలివార్, వి రాజన్, ఆర్. జైపాల్, పి. ఎన్. కౌల్, ఆర్. భండారి, ఎం. ఇ-జాన్-

బ్రతికి బయటపడినవారు

20 రోజులపాటు నీటి గుంటలో కప్పబడిన తరువాత

అసోసియేటెడ్ ప్రెస్, అక్టో 16

20 రోజులపాటు నీటి గుంటలో కప్పబడిపోయి 11 మంది బ్రతికి బయటపడటం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. గత సెప్టెంబర్ 26 వ తేదీన బొగ్గు గనిలో జరిగిన ప్రమాదానికి పైకప్పుకూలి 39 మంది నీటి గుంటలో పడిపోయారు. 20 రోజుల తరువాత నిన్న ఆగనిని పరిశీలిస్తుండగా ప్రక్కటన్నెల్ వద్ద ఒకగొంతు వినబడింది. ఆతనిని వెంటనే పైకి పంపించి మిగిలినవారికై వెదకారు. దీనిలో 11 మంది దొరికారు. ఈ 11 మందీ తమను రక్షించినవారికి నమస్కారాలు చేసి ఆహారానికై అర్థించారు. వారంతా చాల బలహీనంగా ఉన్నారు. వారికి పాలు యివ్వబడినవి.

ఆగని ప్రమాదంలో చిక్కుకొన్న వారి బంధువులతోనహా వేలాదిమంది అక్కడికి వచ్చి చూచారు. ఇంతవరకు రెండే మృతదేహాలు దొరికినవి.

(యు. పి. ఐ-)

ప్లాస్టిక్ మూత్రపిండం

కాన్‌ఫ్రాన్సిస్కో, అక్టో 16

రక్తంలో కెక్కిన విషం వల్ల మరణం సంభవించకుండా నివారించగల సులభమైన నూతన కృత్రిమ మూత్రపిండం ఒకటి కొత్తగా తయారుచేయబడింది. దీనినితేలికగా మింగవచ్చు. ఈ మూత్రపిండాన్ని ఎలా వుంటుందో, ఇక్కడ జరిగిన అమెరికా శస్త్రవైద్యుల కళాశాల వార్షిక మహాసభలో వర్ణించబడింది. అయితే ఈ మూత్రపిండాన్ని వాడడం ఇంకా పరీక్షలదశలోనే వుంది. రెండు మూత్రపిండాలు తొలగించివేసినవ్యక్తికి, దీనివల్ల మక్కలు సజీవంగా వున్నాయి దీర్ఘరోగం వల్ల మూత్రపిండాలు శిథిలమై పోయిన ఒక మనిషికి ఇది చావు తప్పించిందికూడాను. దీనిని మింగినప్పుడు, రక్తాన్నుంచి ప్రమాదకరమయిన విషాలను తొలగించడానికి రోగగ్రస్తమైన మూత్రపిండాల పనిని ఇది చేస్తుంది- ఇది ముడుచు కంటూ, తెరుచుకుంటూ వుండే ప్లాస్టిక్ తిత్తి తప్ప మరేమీ కాదు. రక్తాన్ని శుద్ధిపరచడానికిగాను ఆరోగ్య వంతమయిన మూత్రపిండాల పనిచేయడానికి ఒక ప్రత్యేకమైన ద్రవంతో మింగిన అనంతరం ఇది నిండుతుంది. చిన్న పేగులలో వున్నప్పుడు ఇదిపనిచేయడం ప్రారంభిస్తుంది.

వరద ప్రాంతాలలో నెహ్రూపర్యటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 16

భారత ప్రధాని పండిత నెహ్రూ నిన్న ఢిల్లీలోని వరదపీడిత ప్రాంతాలలో పర్యటించివరద నిరోధపర్యాటనను గురించి చర్చలు జరిపారు.

ఆయనతోటంట ఢిల్లీ ముఖ్యమంత్రి గురుముఖ్‌నిహాల్ సింగ్, ఢిల్లీ మునిసిపల్‌కమిటీ అధ్యక్షుడు శ్రీఅగర్వాల్ ఉన్నారు.

ప్రధాని యమునానది బ్రిడ్జి కంటోలు గదివద్ద నిలబడి వరదల సందర్భంలో సైనికులు, సివిల్ ఉద్యోగులు చేస్తున్నకృషిని పరిశీలించారు- ఆ తర్వాత ఆయన నదికి ఎడమ వైపునగల గాంధీనగర్‌కు వెళ్ళారు.

ఈడెన్ ప్రకటన

ఈజిప్టు విదేశాంగమంత్రి పౌజి విమర్శ

న్యూయార్క్, అక్టో 16

నూయజ్ కాలువ వివాదంలో తివరి చర్యగా బలప్రయోగాన్ని గావించే ప్రతిపాదనను కాదనలేమని బ్రిటిష్‌ప్రధానమంత్రి సర్ ఆంథోనీ ఈడెన్ చేసిన ప్రకటనను ఈజిప్టువిదేశాంగ శాఖామంత్రి పౌజీ నడుమవిమర్శించారు.

పౌజి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అధ్యక్షునికి వ్రాసినలేఖలో ఈడెన్ ప్రకటన కాలువ సమస్యను పరిష్కరించడానికి సాగుతున్న రాయబారాలకు విఘాతాన్ని కలిగించవచ్చునన్నాడు.

కాలపుమార్పులను జీర్ణించుకోవాలి

మహిళలకు శ్రీమతి పద్మజానాయుడు సలహా

హైదరాబాద్, అక్టో 16

మారుతున్న కాలమును బట్టి స్త్రీలుగూడా మారాలి, వారికి న్యాయమయినవీ అన్యాయమయినవీ అగుపడుతున్నవి అని శ్రీమతి పద్మజానాయుడు మహిళలకు సలహాఇచ్చారు ఇక్కడ-

నిన్న సాయంత్రం ఆంధ్రయువతి మండలి 21వ వార్షికసభకు శ్రీమతి నాయుడుగారు ప్రారంభోత్సవం జరిపారు.

ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారుగూడా ఈ ఉత్సవాలకు హాజరయియుండిరి. వీరు ఆంధ్రయువతీ మండలి మహిళా శిశు సంక్షేమానికి వారిసాంస్కృతికఆర్థికఅభివృద్ధులకు చేసినచేస్తున్న సేవనుకొనియాడినారు. త్వరలో ఏర్పడనున్న ఆంధ్రప్రదేశ్‌లో ఈ సంస్థ తన కార్యక్రమాలు ఇంకా విస్తృతపరచు అవకాశాలు ఉన్నాయని అన్నారు-

శ్రీమతి కామేశ్వరీదేవి మహిళల బాధ్యతలు ఏమిటో జ్ఞప్తికి తెచ్చారు. పిల్లల సరిగా పోషించి సమాజమునకు సేవచేయాలని ఆదర్శగృహిణిగా ప్రతి స్త్రీ రూపొందాలని తమ ప్రసంగంలో కోరినారు.

మండలి అధ్యక్షురాలు శ్రీమతి అనంతలక్ష్మీదేవమ్మ తమ స్వాగతోపన్యాసంలో గత సంవత్సరం వివిధ మహిళల శిశుసంక్షేమ రంగాలలో మండలి నిర్వహించిన కార్యక్రమాలను సాధించినఅభివృద్ధిని తెలియజేశారు-

ఎస్. రాజ్యలక్ష్మీదేవి కార్యదర్శి నివేదికను చదివి వినిపించారు.

తర్వాత జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో మూడు వేలకుపైగా స్త్రీలు పాల్గొన్నారు.

మజ్దూర్ సంఘం నడుపుతున్న సమ్మె

సాధారణ పరిస్థితి

హైదరాబాదు, అక్టో 16

హైదరాబాద్ నగరంలో మజ్దూర్ సంఘం జరుపుతున్న సమ్మె పరిస్థితిలో ఎట్టిమార్పులేదు- ఈసమ్మెలో హైదరాబాదు ప్లేగ్ డిపార్టుమెంట్, మలేరియా డిపార్టుమెంట్ వర్కర్లు పబ్లిక్‌గార్డెన్స్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ వాటర్‌వర్క్స్ డిపార్టుమెంట్ కార్మికులు పాల్గొంటున్నారు.

మజ్దూర్ సంఘ నాయకులు ఒకవైపు సమ్మెచేస్తున్న కార్మికుల సంఖ్య పెరుగుతున్నదనివాదిస్తూంటే ప్రభుత్వం సమ్మెలో పాల్గొంటున్న కార్మికులసంఖ్య తగ్గుతున్నదనీ కార్మికులు వచ్చి పనిలో ప్రవేశిస్తున్నారని తెలుస్తున్నది. మునిసిపల్ కార్పొరేషన్ యొక్క సమ్మెచేస్తున్న కార్మికులు 50 మంది తిరిగి పనిలో ప్రవేశించారు. ఈ సమ్మె ప్రారంభంఅయిన నేటికి పదిరోజులయినా వర్షాలకు ఎట్టి ఆటంకం కలుగుటలేదు-

సుహ్రావర్దీ చైనా ప్రయాణం

చైనా ఆర్థిక సమస్యల పరిశీలనకు

కరాచీ, అక్టో 16

పాకిస్థాన్ ప్రధాన మంత్రి శ్రీ హెచ్-ఎస్. సుహ్రావర్దీ తన చైనా పర్యటనలో ఎక్కువ సమయాన్ని ఆర్థిక సమస్యల పరిశీలనకు వినియోగిస్తారని తెలుస్తున్నది. ఆయన పెకింగుకు బయలుదేరి వెళ్ళేముందు ప్రభుత్వ వర్గాలవారు ఈవిషయాన్ని వివరిస్తూ చైనాలోని పారిశ్రామిక, వ్యవసాయ పద్ధతుల్ని తమ దేశంలో అమలుజరిపే అవకాశాల్ని ఆయన పరిశీలిస్తారని తెలిపారు.

ఢాకా, రంగూన్, హాంకాంగ్ మీదుగా చైనాకు వెడుతున్న సుహ్రావర్దీ వెంట విదేశాంగశాఖ, వాణిజ్య పరిశ్రమల శాఖ అన్నశాఖాధికారులున్నారు.

పరద నిరోధ ప్రాజెక్టుల విషయంలో చైనావారుచేసిన ప్రయత్నాలను శ్రీసుహ్రావర్దీ ముఖ్యంగా పరిశీలిస్తారు-

రేడియో

హైద్రాబాద్

గురువారం, అక్టోబరు81

411.0 మీటర్లు (730 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి), 7-00 తె-వా, 7-15 కార్యక్రమ వివరణ, వి బాలసుబ్రహ్మణ్య భాగవతార్ 7-45 క-వా, 8-00 ఆం-వా, 8-15 హిం- వా, 8-30 సుందర్ ఎస్. ఉకిద్వే: ఖయాల్ లలిత్ (తీన్‌తాల్) 8-45 ఎస్.బి. రత్న: భజన్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30కుమ్రీ, చాద్రా (రి), 12-50 మ- వా, 1-00 శ్రీసంసార్ 1-45 వేణువు (రి) 1-50 తె- వా, 2 00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 రావు బాలసరస్వతీదేవి (రి), 5-40 స్థానిక ప్రకటనలు 6-00 సుందర్ ఎస్. ఉకిద్వే: ఖయాల్ యమన్ (తీన్‌తాల్) 6-15 అమీర్‌ఖుస్రో: సారంగి రాగ- పూర్వి 6-30 గ్రామసీమ, ఊరుబావి మార్చుటలు, పూనల పనులు, ప్రసంగము శిరోమణి రామాయణపఠనము, గీతావళి (రి) మాటామంతీ,బజారుధరలు, వాతావరణము 7-00 తె-వా, 7-15 గ్రామసీమ, రంగుల రాట్నం, బుజబుజలేకులు (రి) ఇదిమీకు తెలుసునా! ప్రసంగము 7-30 అస్పృశ్యత, 7-45 శ్రోతలఉత్తరాలకు జవాబులు, 7-50 ఎ. కృష్ణారావు 8-30 ప్రసార్ గీత్ (ఎ-రి) (ఢిల్లీనుండి రిలే) 9-00 ఆం. వా. 9-15 ఉ. వా; 9-30 అఖిల భారత నాటకకార్యక్రమము,చంద్రగుప్త, వాణిక హిందీమాతృక: జయశంకర్ ప్రసాద్ 11-00 ప్రసార సమాప్తి.

జర్మనీలో భారత ఫిల్ముల ప్రదర్శనం

బెర్లిన్, అక్టో 16

ఈ సంవత్సరం తూర్పు జర్మనీ సినిమా హాలులలో ప్రదర్శనకు గాను మూడునాల్గు భారతీయఫిల్ములిచ్చి కొనడానికి తూర్పు జర్మనీ నిర్ణయించినది.

అనేకమంది భారతీయ ఫిలిం డిస్ట్రిబ్యూటర్లతో యివ్వబడు జరుగుచున్న రాయబారాలు జయప్రదంగా ముగిస్తే తిరిగి రెండోసారి భారతీయ ఫిల్ములు తూర్పుజర్మనీలో వ్యాపార ప్రాతిపదికపై ప్రదర్శింపబడుతాయి.

రాజకపూర్ నిర్మించిన 'శ్రీ420' కూడ అక్కిల్ములలో ఉంటుంది.

4 వ సంయుక్త వారము.

రాజ్‌కపూర్ వారి

"జాగ్‌తే రహో"

నటీనటులు:-రాజ్‌కపూర్, ప్రదీప్‌కుమార్, సుమిత్రాదేవి, పహారిసన్యాల్, నెమో, మోతిలాల్, స్మృతిబిశ్వాస్.

దర్శకత్వం; సాంభుమిత్రా, అమిత్ మైత్రా.

దిల్‌షాద్ హైద్రాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.

నేడు 3-30, Ko॥ ప్రత్యేక మ్యాటినీ.

మేజస్టిక్ జాల్నా.

(Cima.) నవయుగ రిలీజ్.

11 వ సంయుక్త వారము

అనుపమ వారి

'ముద్దుబిడ్డ'

(తెలుగు)

నటీనటులు: లక్ష్మీరాజ్యం, జమున, సూర్యకాంతం, అమర్ టాకీస్ చిల్‌కలగూడ.

Cima.

నేటిరాత్రి నేటిరాత్రి

ప్రతిభా వారి

"రేచుక్క"

(తెలుగు)

తారాగణం: అంజలి, ఎన్. టి. రామారావు.

దర్శకుడు: పి. పుల్లయ్య. నిర్మాత: జి. కృష్ణమూర్తి.

రాజేశ్వర్ టాకీస్ సికింద్రాబాద్.

నేడు సా॥ 2-30 Ko॥ ప్రత్యేక మ్యాటినీ.

(Trpix) భ్రమియా రిలీజ్.

19-10-56 శుక్రవారం గొప్ప విడుదల.

జె. హెచ్. ఫిల్మ్స్ వారి 'కాలాచోర్'

తారలు: చిత్ర, అమర్‌నాథ్, సుందర్, మదన్‌పురి, రణ్‌ధీర్, కుమ్‌కుమ్.

నిర్మాత: అనూప్ శ్వాత్రా. సంగీతం: సర్‌దుల్ శ్వాత్రా.

డైరెక్షన్: రవికపూర్.

ఒకే పర్యాయము: స్టేట్ హైద్రాబాద్. చిత్ర సికింద్రాబాద్. ??? హైద్రాబాద్.

Trupix సుందర్ పిక్చర్స్ సర్క్యూట్ రిలీజ్.

నేటిరాత్రి నేటిరాత్రి

ఉత్సాహము- బలవత్తరమైన సంభాషణలు- ఒకఉదేశములోకూడిన కథ

ఆనందా వారి

'మేలుకొలుపు'

(తెలుగు)

తారాగణం: జమున, జి. వరలక్ష్మి, శ్రీరాం, సి. యస్. ఆర్, రమణారెడ్డి, కుటుంబరావు, నరసింహారావు.

దర్శకత్వం: కె. యస్. ప్రకాశరావు.

సాగర్ హైద్రాబాద్. చౌదరి వరంగల్. ప్యారమౌంటు సికింద్రాబాద్. మోహన్ నిజామాబాద్.

Trupix నేడు సా॥ 2-30 Ko॥ ప్రత్యేక మ్యాటినీ. భ్రమియా రిలీజ్.

మద్రాసు స్టేషన్ పునర్నిర్మాణం

రు. 2 కోట్ల ఖర్చుతో

మద్రాసు, అక్టో 16

రు-2.07 కోట్ల ఖర్చుతో మద్రాసు సెంట్రల్ స్టేషన్ పునర్నిర్మించబడుతుందని తెలుస్తున్నది.

ఈ పునర్నిర్మాణ కృషి 1957 ప్రారంభంలో ఆరంభమవుతుందనీ దానిని పూర్తి చేయడానికి ఆరేండ్లు పట్టగలదు- ట్రాఫిక్ పెరగడంవలన ఈ పునర్నిర్మాణం అవసరమైనది-

రిస్టువాచ్

రు. 6/- మాత్రమే.

15 జ్యూయల్స్ 5 సం॥ గ్యారంటీగలది. స్విట్జర్లాండ్ లో తయారైనది. రు. 6/- మాత్రమే. పోస్టు ఖర్చులు 1-4-0 అధికము కలుపుకుని లాభము పొందిరి. నష్టపోయెడల, ధర వాపస్. ఈ స్కీము, లోమన్ ఫౌంటెన్ పెన్నులను అనన్యమైనదిగా చేయుటకు ప్రవేశపెట్టబడినది.

Hillman Ttading Co.
G.P) Post Box No. 1817
Delhi.

6 వ సంయుక్త వారము

మోహన్ సేగల్ వారి

న్యూ ఢిల్లీ



తారాగణం:-
వైజయంతిమాల,
కిషోర్ కుమార్, జబీన్,
నాజిర్ హుస్సేన్.

లిబర్టి
హైద్రాబాద్.
రాయల్
హైద్రాబాద్.
రేపు 9-30 ఎం॥ ప్రత్యేక మ్యాటిని.

గోలకొండ పత్రిక

చందా వివరములు

(ఆదివారపునంచికతో సహా)

	రు.అ.పై
సంవత్సర చందా ...	25-0-0
అర్ధసంవత్సర చందా ...	13-0-0
మూడుమాసాల చందా ...	6-12-0
విడి పత్రిక ఆదివారము ...	0-1-6
ఇతర దినములు 1 అణా	

ప్రకటన రేట్లు

శ్యాశాపల్ ప్రకటనలు:-
కాం॥అంగుళం ఒక్కంటికి...రు.4/-
కాంట్రాక్టు ప్రకటనలు:-
101 అం॥ పైబడిన ... 2-0-0
కాంట్రాక్టు స్థలము ఒక సంవత్సరంలోగా వినియోగించుకొనవచ్చును.
తీగల్, కంపెనీ ప్రాస్పెక్టస్ కైత్వేమునిసిపల్ మరియు ప్రభుత్వ ప్రకటనలకు కాలం అంగుళం ఒక్కంటికి రు. 6/- చొ॥ ధార్జి చేయబడును.
మొదటి పేజీకి 25% అదనము
మొదటి పేజీకనీసము స్థలము 2అం॥ X 2 కాలములు.

ఇయర్ పేనెల్స్
(సైజు 2 X2అం)
ప్రకటన ఒకటికి
శ్యాశాపల్ రు. 8/-
కాంట్రాక్టు
కం॥ కనీసము25 ప్రకటనలు రు. 6/-

మేనేజరు
గోలకొండ పత్రిక
హైద్రాబాద్-(దక్కన్)

ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగారికి సన్మానం

విజయవాడ, అక్టో 16

కానూరులో ఎలిమెంటరీ స్కూలు-జనూతనభవనములో శ్రీయుత నందూరి వెంకటలక్ష్మీనరసింహారావులుగారి అధ్యక్షతను ఆంధ్రరాష్ట్ర హిందీప్రచారసంఘం కార్యదర్శి శ్రీ ఉన్నవ రాజగోపాల కృష్ణయ్యగారికి సన్మానసభ జరిగినది. శ్రీ అద్దంకి శ్రీధరగారావుగారు స్వాగతమునిచ్చిరి.

శ్రీ సూకల రామస్వామిగారు సన్మానపత్రమును సమర్పించిరి. పలువురు వారిహిందీసేవలను కొనియాడుచూ ప్రశంసించిరి.

శ్రీమతి ఉన్నవ సౌభాగ్యమ్మగారు ప్రాథమిక పరీక్షలలో నుత్తీర్ణులైనవారికి యోగ్యతాపత్రములను పంచిపెట్టిరి.

ఈ శుభసమయమున శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగారు కానుమోలు గ్రామపంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ సూకల సీతారామస్వామిగారి తైలచిత్రమును ఆవిష్కరించిరి. వారు ప్రముఖులేసిన సన్మానమునకు కృతజ్ఞతలెలుపుతూ తాము హిందీభాషనుమాత్రమునేర్పి విద్యార్థులవలన ఎన్నోసుగుణములు నేర్చుకొంటిమనియు తాము గురువుగారికి శిష్యునిగానే ఉండదలచినామనియు చేసిన ఆదరమునకు కృతజ్ఞతయనియు చెప్పిరి- ఆ ఖద్దరు శ్రీ అద్దంకి శ్రీధరంగారావుగారి ధన్యవాదములతో ప్రభవముగినినది.

సెల్విన్ లాయిడ్- హామరెల్డుచర్చలు

విశ్వరాజ్యసమితి, అక్టోబర్ 16

బ్రిటన్ విదేశాంగమంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ నేడు విశ్వరాజ్యసమితి సెక్రటరీ జనరల్ శ్రీ దాగ్ హామర్షెల్డుతో రెండు గంటలసేపు సూయజ్ కాలువ సమస్యపై అంతిమ సంభాషణలు జరిపిన అనంతరం లండన్‌కు ప్రయాణమై వెళ్ళారు.

వీరిద్దరు సూయజ్ కాలువపై భద్రతాసంఘంతోనూ, బయటా గత వదిరోజులనుండి చర్చలలో పాల్గొనుచున్నారు.

విశ్వరాజ్యసమితిలో పాలస్తయిన్ సమస్య చర్చింపబడనున్నది కాబట్టి దానిపైనూడ వీరు చర్చలు జరిపారని తెలుస్తున్నది.

వారంరోజుల ముందే పదవీ స్వీకారం

నూతన మధ్యప్రదేశ్ అధికారులచే

భోపాల్, అక్టో 16

విస్తృతమధ్యప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ శాఖాధిపతులు, కార్యదర్శులు అక్టోబర్ 25వ తేదీనకే తమ నూతన పదవుల్ని స్వీకరిస్తారని తెలుస్తున్నది.

20 మంది కండక్టరు

తిరిగి ఉద్యోగంలోకి తీసుకొన బడాలని మెమొరాండం

హైదరాబాద్, అక్టో 16

సికింద్రాబాద్ హరిజన నాయకుడు పళనివేలు ప్రభుత్వానికి సమర్పించిన ఒక మెమొరాండంలో తొలగింపబడిన 20మంది ఆర్-టి.సి కండక్టర్లను తిరిగి తీసుకో నవలసిందిగా కోరారు- 'ఈతొలగింపబడి' కండక్టర్లకు తగు యోగ్యతలుగూడా ఉన్నవి- 14నెలలు పాటు పనిచేసినతర్వాత ఐదు నెలల క్రితమే వీరు తొలగింపబడినారు- వీరు కండక్టర్ల శిక్షణను పొంది, ఉద్యోగములందు ప్రవేశపెట్టబడినారుగూడా- ఆరోజుల్లో మెట్రిక్యులేట్లే కండక్టర్ల ఉద్యోగాలకు తీసుకోబడుతారనే నియమం లేకుండెను, ఎంతోమంది నాన్ మెట్రిక్యులేట్లు కండక్టర్లుగా ఇప్పుడు పనిచేయుచున్నారు- అందులోను ఈ అరవైమంది దళిత జాతికి చెందినవారు- అందువల్ల వీరిని తప్పకుండా ఉద్యోగాలలోకి తీసుకొనుమని అనడంతో న్యాయంగూడా కలదు-"అని ఆ మెమొరాండంలో పేర్కొనబడినది-

ఖైదీలకు శిక్ష తగ్గింపు

నవంబర్ 1 న "ఆంధ్ర ప్రదేశ్" అవతరణసందర్భంగా

హైద్రాబాద్, అక్టోబర్ 16

నవంబర్ 1 వ 'ఆంధ్ర ప్రదేశ్' రాష్ట్రావతరణ సందర్భంగా ఆంధ్ర, తెలంగాణలలోని ఖైదీలకు రెమిషన్ మంజూరు చేయబడవచ్చునని తెలుస్తున్నది.

ఖైదీలకు శిక్షను తగ్గించే విషయమై ఆంధ్ర, 'హైద్రాబాదు మంత్రుల గత సమావేశంలో చర్చకు వచ్చినట్లు తెలుస్తున్నది-కర్నూలులో అక్టోబర్ 22 వ తేదీన జరుగనున్న తదుపరి సమావేశంలో మంత్రులు ఈవిషయమై వివరాల్ని తూపొందిస్తారు.

50మంది రాజకీయ (కమ్యూనిస్టు) ఖైదీలను విడుదలచేయాలని కమ్యూనిస్టు పార్టీ యిటీవల రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సోషలిస్టు పార్టీకూడ అట్టి విజ్ఞప్తిచేసింది-

మూడేండ్ల క్రితం ఆంధ్ర రాష్ట్రంలో ప్రకాశం మంత్రి వర్గంకూడ ఖైదీలనందరిని విడుదలచేసింది.

(యు. పి- ఐ-)

ఆంధ్ర ప్రదేశ్ అవతరణోత్సవములు

సికింద్రాబాద్, అక్టో 16

స్థానికంగాఉన్న 23సంస్థల ప్రతినిధుల సమావేశము వీరలేశ్వర దేవాలయము (సికింద్రాబాదు)లో 10వ తేదీన జరిగి ఈ దినమున జరిగే ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవనిర్వాహకసమితి ఏర్పాటైనది:

అధ్యక్షులు : శ్రీ మాకుంచాన్ మూలాని (మేయరు) ఉపాధ్యక్షులు: శ్రీ శిర్నాం సత్యనారాయణగుప్త (డిప్యూటీ మేయర్), శ్రీ జాలూరు వీరేశలింగంగుప్త ప్రధాన కార్యదర్శులు : శ్రీ కె-ఎస్- నారాయణ, ఎం-పి- శ్రీనివాసులు. ప్రతిసంస్థ నుండి ఒక ప్రతినిధిని నిర్వాహకసమితి సభ్యుడుగా స్వీకరించబడినది.

ఇతర సాంఘిక, సాంస్కృతిక, సారస్వతాదిసంస్థలు కూడా యిట్టి చరిత్రాత్మక ఉత్సవముల నిర్వహణలో పాల్గొనగలవని ప్రజలు విశాలములనిచ్చి సహకరించగలరని సమితి ఒక విజ్ఞప్తి చేసింది.

జాతీయ యువజనసంఘం, 2462 రంగరెడ్డి వీధిలోనుండు యీ సమితి కార్యాలయం నలకొల్పబడినది- సాయం సమయములలో వివరములు పొందవచ్చును.

తి 1-11-56 నుండి 4-11-56 వరకు జరుగు ఉత్సవాలలో పాటలు, నృత్యములు, కవిసమ్మేళనము, కథక సమ్మేళనములు. బుర్రకథ ఇత్యాది కార్యక్రమములు జరుపబడును.

కాన యీ కార్యక్రమముల యందు తమకుగల అంశములను చేర్చతలచిన వారు, వివరములతోసహా తి 19-10-56 వరకు మా కార్యాలయానికి పంపవలసినదిగా ప్రధాన కార్యదర్శులు ప్రకటిస్తున్నారు.

సిమెంటు కార్మికుల డిమాండు

ద్వితీయ ప్రణాళికాంతం వరకు వర్తించే ఒప్పందం

హైద్రాబాద్, అక్టో 16

అఖిల హైద్రాబాద్ సిమెంట్ వర్కర్ల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్-సత్యనారాయణరెడ్డి అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్ మేనేజమెంట్‌తో తీర్చవలసిన ఒప్పందాన్ని వివిధ సిమెంట్ కార్మికసంఘాలతరఫున కుదుర్చుకొని హైద్రాబాద్ నగరానికి బొంబాయి నుండి తిరిగివచ్చారు. వీరు కార్మికుల తరఫున సంప్రదించినఎనిమిదిసిమెంటు కార్మికుల యూనియన్‌లకు ప్రాతినిధ్యం వహించారు.

సిమెంటు కార్మికుల వివిధ డిమాండ్లు చర్చించి కుదుర్చుకొన్న ఒప్పందం రెండవ పంచవర్ష ప్రణాళికాకాలం పూర్తి అయ్యేవరకు అమలులో ఉండగలదు. ఒప్పందంలో చేర్చబడిన అంశాలు వార్షిక బోనసు, ఉత్పత్తిబోనసు, కనీసవేతనముల నిర్ణయము, కరువుభత్యము, కరువు భత్యమును ప్రాతిపదిక వేతనములో కలుపుట.

ఈనెల 10-11వ తేదీలు సంప్రతింపులు జరిగాయి. ఇట్టిసమావేశం గడచిన మేనెలలో జరిగిఉండెను. తిరిగి ఉభయ పక్షాలు నవంబర్ 21, 24తేదీలలో సంప్రతించిగాని ప్రస్తుత ఒప్పందాన్ని స్థిరీకరించుకొనవు.

భాషా అల్ప సంఖ్యాకులు

. ప్రయోజనాల రక్షణకు సంఘాల ఏర్పరచు కొనాలని ఒక సలహా

హైదరాబాద్, అక్టో 16

హైదరాబాద్ అంతర్జాతీయ ఫెలోషిప్ (ఖైరతాబాద్) పూర్వ కార్యదర్శి శ్రీ- ఎమ్- మొయినొద్దీన్ దేశపు సూక్ష్మవ్యవస్థలో తమ ప్రయోజనాల రక్షణకు భాషా అల్పసంఖ్యాకులు పూనుకొనాలనిసలహాఇచ్చారు-

భాషా రాష్ట్రాలు ఏర్పడు తున్నాయి కావున ప్రతిరాష్ట్రంలోను ఇతర భాషల అల్ప సంఖ్యాకులు కొద్దోగొప్పో ఉండటం తథ్యం- రాష్ట్రాల పునర్నిర్మాణ చట్టంభాషా విషయక అల్ప సంఖ్యాకులకు తగు రక్షణల కల్పిస్తున్నా వీని అమలుకు తమ సంఘాలను వీరు ఏర్పరచుకొనాలి అని మొయినొద్దీన్ సలహా ఇస్తున్నాడు.

హయిద్రాబాద్ రాష్ట్రం విభజింపబడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడుతున్నది- ఇందు ఉర్దూ మరాఠీకన్నడ హిందీ గుజరాతి మొదలగు భాషల అల్పసంఖ్యాకులు ఉండటం తథ్యం- ఈ భాషలవారు తమ సంఘాల ఏర్పరచుకొనాలి- ఇట్లే ఇతర రాష్ట్రాలలోను భాషా అల్పసంఖ్యాకులు ఉండగలరు-

పోచంపల్లి

ఆదర్శ గ్రామంగా చేయుటకు పూనిక

హైద్రాబాద్, అక్టో 16

గ్రామంలోని వివిధవృత్తుల వారికి ఆర్థికసహాయాన్ని ఇచ్చి కుటీర పరిశ్రమల పెంపొందింప చేయుటకై పోచంపల్లిలో గ్రామ సహకార సంస్థను ఏర్పాటుచేయుటకు కృషి జరుగుచున్నది.

పోచంపల్లివినోబా సేవామండలి ఈగ్రామంలోని సంఘ విద్రోహక చర్యల అరికట్టడానికి కృషి చేస్తున్నది. కల్లు గీత వారికి తాటి బెల్లం ఉత్పత్తి కేంద్రాలలోను అంబర్ చరఖా కేంద్రాలలోను పనులు చూపింప బడుతున్నవి- త్రాగుడు దురభ్యాసాన్ని గ్రామం నుండి తీసివేయుటకు ప్రజలు చాలా సహకరిస్తున్నారు.

నవ్య సాహితీ సమితి దసరా సమావేశం

హైద్రాబాద్, అక్టోబర్ 16

నవ్య సాహితీ సమితి ఆధ్వర్యాన బషీరబాగ్‌లో 14వ తారీఖు దసరా రోజు సాయంత్రం రచయితల సమావేశం జరిగింది. శ్రీ రఘునాథచక్రవర్తిగారు "తిమిరఖయ్యాం" రుబాయీల అనువాద కావ్యాన్ని వినిపించారు. శ్రీవల్లాదుర్గయ్యగారు 'గంగిరెద్దు' కావ్యంలో ఘట్టాలు భావ్యంగా పదిని వినిపించారు. ప్రముఖ రచయితలు బోరయ్యారు, సమావేశానికి పురుగంటి నీలారామయ్య (సమితి అధ్యక్షులు) గారు అధ్యక్షతవహించారు.

గ్రామాధికారుల సంఘం జిల్లా హయిద్రాబాద్

హైద్రాబాదు, అక్టోబర్ 16

శుక్రవారం సాయంత్రం ఘంటలకు కేంద్ర కార్యాలయంలో తాలూకా పరిషత్-గరిబి మేడిపల్ గ్రామాధికారుల సంఘ సర్వ సభ్య సమావేశం జరిగి దసరా సుదహరించబడిన నిర్ణయం తీసుకోబడెను.

ఈ నెల 25,26వరకు జిల్లా హయిద్రాబాదు సభ్యత్వసంపూర్తి చేసితేదీ 28-29 అది, సోమవారములయందు హయిద్రాబాదు ముఖ్య పట్టణములో జిల్లా మహాసభ జరుపబడవలెను- ఈ తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడెను. కావున అన్ని జిల్లాల గ్రామాధికారులు పై తేదీలయందు తప్పకుండావచ్చి సమావేశంలో పాల్గొనవలెనని కోరబడుచున్నది.

శ్రీ ఎస్. ఎమ్. జోషి

హైద్రాబాద్, అక్టోబర్ 16

అఖిల భారత ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షులు ఎస్- ఎమ్- జోషి హైద్రాబాదుకు ఈ నెల 26 వ తేదీన వస్తున్నారు- 27 వ తేదీననాందేడ్‌లో జరిగే పార్టీ కన్వెన్షన్‌కు వీరు హాజరవుతున్నారు-

రోడ్డు వంతెన అవశ్యకత

పాఖాల్ యేటిలో ఒక యువతి దుర్మరణం

వర్సంపేట, అక్టో 16

వర్సంపేట (వరంగల్ జిల్లా) సమీపంలో పాఖాల్ యేటిలో బుద్ధారావుపేటకు చెందిన ఒక ముస్లిం యువతి నడిని దాటుతుండగా ప్రవాహంగానికి కట్టుకోలేక నీటిలో కొట్టుకపోయి మరణించింది. ఇంతవరకు శవం కనిపించుటలేదు. వర్సంపేట నుండి భూపతిపేట పోయేరోడ్డుకు ఈ నది అడ్డంగా ప్రవహిస్తున్నది. ఈ ప్రదేశంలో రోడ్డు బ్రిడ్జి అవశ్యకతను ప్రభుత్వ దృష్టికి యెన్నిసార్లు తెచ్చినప్పటికి యింతవరకెట్టిచర్య తీసుకొన్నట్టు కనిపించదు ఈ యేటిలోనే రెండు సంవత్సరాలక్రితం చెన్నారావుపేట యువతి మరణించిన సంగతి పాఠకులెరిగిన విషయమే. ఈసంవత్సరంలో యిది రెండవ ఘోరసంఘటన మనుషులేకాక అనేక పశువులుకూడా చనిపోయాయి ఈవిషయంలో ప్రభుత్వం తగుశ్రద్ధ తీసుకొని రోడ్డువంతెన కారకు సత్వరచర్య తీసుకొంటుందని ఆశిస్తున్నాము. (ఓ-వి)

అంతర్విశ్వవిద్యాలయ యువజన సాంస్కృతిక సభలు

న్యూఢిల్లీ, అక్టో 16

ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవాల తృతీయ ఉత్సవానికి ప్రారంభోత్సవం చేస్తారని అధికారవార్తలు నేడిక్కడ ధ్రువపరిచాయి. ఈ ఉత్సవాలు యీ నెల 22 వ తేదీన జరుగగలవు. ఈఉత్సవాలు కేంద్ర విద్యాశాఖవారు యువజన సంక్షేమ సంఘంద్వారా జరుగనున్నవి. ఈ ఉత్సవాలు ఇక్కడి టాల్‌కోటారా తోటలో అక్టోబర్ 22 నుండి 29 తేదీల మధ్య జరుగుతాయి.

యీ ఉత్సవాలలో లలితకళలు, డ్రామా, శాస్త్రీయసంగీతం, గాత్ర వాద్యసంగీతం, శాస్త్రీయ నృత్యం, బృంద నాట్యం, బృంద గీతం, హిందీలో వక్తృత్వపోటీ మొదలగునవి జరుగుతాయి.

లు ప్రమాదం: 38 గురి మరణం

టోక్యోలో ఘోర సంఘటన

టోక్యో, అక్టో 16

టోక్యో సమీపంలో గల మట్సుయామా లు ప్రమాదంలో గతరాత్రి 38 వరకు మరణించారని అధికారిక వార్తా తెలియవచ్చింది.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఇంతటి జాతీయ ప్రమాదం యీ ప్రాంతంలో జరుగలేదని తెలుస్తున్నది. ఈప్రమాదంలో 41మందికి గాయాలు తగిలాయనీ, వారంతా లు ప్రమాదావస్థలో ఉన్నారని తెలుస్తోంది.

మొదలు ఓ రైలు పట్టాలుతొలగి రెండవదానిపై పడి యీ ప్రమాదం సంభవించిందని అధికార వార్తలు ధ్రువపరుస్తున్నాయి.

కవి సమ్మేళనం

బొల్లారం, అక్టో 16

తెలంగాణా రచయితల సంఘం బొల్లారంశాఖ ఆధ్వర్యాన నిన్న సాయంకాలం స్థానిక జూనియర్ కాలేజీలో కవి సమ్మేళనము శ్రీ సి. ఆర్. రావు కృష్ణారెడ్డిగారి అధ్యక్షతన జరిగినది. శ్రీ జి. భానుమూర్తిగారు స్వాగత పద్యాలు చదివారు శ్రీ కర్పూరంతుల లక్ష్మణ శాస్త్రిగారు సమ్మేళనమును ప్రారంభించినారు.

కవి సమ్మేళనములో శ్రీయతులు వల్లా దుర్గయ్య, సి. నారాయణరెడ్డి, రావుపెద్ది, శ్రీరాములు, లక్ష్మణ శాస్త్రిగారలు పాల్గొన్నారు.

సమావేశకర్తలు విచ్చేసిన కవులను నూతన వస్త్రములతో సన్మానించినారు.

త్రివేదీరాక

హైద్రాబాద్, అక్టో 16

ప్రత ఆంధ్రగవర్నరు శ్రీ సి-ఎం- త్రివేది, ఆయన భార్య శ్రీమతి కనుంత్రివేదిగార్లు ఈరాత్రి కర్నూలునుండి వచ్చారు.

వారు నగరంలో రెండురోజులు ఉంటారు.

మ్యూజియం వారోత్సవం

అజంతా పావిలియన్‌లో విద్యామంత్రిచే ప్రారంభం

హైద్రాబాద్, అక్టో 16

రాష్ట్రవిద్యామంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటే యీ నేడు క్లిక్ గార్డెన్స్‌లోని అజంతా పావిలియన్‌లో మ్యూజియం వారోత్సవాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన కేంద్రం ద్వితీయప్రణాళికలో దేశమందలి మ్యూజియంల సంరక్షణకు అభివృద్ధికి రెండు కోట్లు కేటాయించిన సంగతి ప్రస్తావించారు. మ్యూజియంల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంకూడా సాయపడి ప్రస్తుత మ్యూజియంలను అభివృద్ధికి తేవాలని ఆయన కోరారు.

విద్యార్థులు, టీచర్లు సేకరించిన వస్తువులతోసంబంధిమ్యూజియంలోను ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు కావాలనీ పిల్లలకు మ్యూజియంలపట్ల శ్రద్ధాసక్తులు కల్పించాలనీ అలా మ్యూజియంలో కోటు దొరకకుంటే పాఠశాలల్లోనే ఆ ఏర్పాటు జరుగాలనీ శ్రీ ఎక్బోటే అన్నారు.

"జవహర్ నగర్"

హైద్రాబాద్, అక్టో 16

నిన్న చిక్కడపల్లిలోని కార్మిక కాలనీకి హయిదరాబాద్ మేయర్ శ్రీ వి- కిషన్‌లాల్ "జవహర్ నగర్"అను పేరిడినారు- ఈనందర్భంలోజరిగిన నామకరణోత్సవంలో కలెక్టర్ పోటీలందు గెలుపొందినవారికి బహుమతులు పంచబడ్డాయి. బి.ఎస్-టి-యు-సి- అధ్యక్షుడు శ్రీ టి, అంజయ్యకూడా ప్రసంగించారు.

ఉస్మానియా యూనివర్సిటీ కౌన్సిల్‌కు నామినేషన్లు

హైద్రాబాద్, అక్టో 16

ఈనెల 15వ తేదీనుండి రెండు సంవత్సరాలపాటు యూనివర్సిటీ కౌన్సిల్‌కు ఈదినమ ఆరుగురిని ఉస్మానియా యూనివర్సిటీ ఛాన్సిలర్ నామినేట్ చేశారు:

డా॥ జి.ఎస్- మేల్కోటే, జస్టిస్. పి. జగన్మోహనరెడ్డి, జె-సి-హార్డికర్, ప్రొ॥ ఎం-ఎస్-- దొరైస్వామి, ప్రొ॥ ఎం- సయీదుద్దీన్, డా॥ ఎం- హబీబ్ ఖాన్.

ప్రభుత్వం నామినేట్ చేసిన ముగ్గురు వీరు:

తత్వభూషణ శ్రీ మాడపాటి హనుమంతరావు, శ్రీ కాశీనాథరావు వైద్యా, పి సి-సి- అధ్యక్షులు శ్రీ జె- వి- నరసింగరావుగార్లు.

నేటి రాత్రి

ఏ. వి. యమ్. వారి

"చోరి - చోరి"

(గేవాకలర్‌లో)

తా॥ నర్గిస్, రాజ్‌కపూర్, భగవాన్, గోప్, ప్రాణ్, జానీవాకర్, రాజ్‌మెహర ఇందిరాబన్సాల్.

ప్రభాత్
హైద్రాబాద్.
అజంతా
సికింద్రాబాద్:
నేడు సా॥ 3-30 ఎం॥
ప్రత్యేక మ్యాటిని.

వాతావృద్ధివ్యాపారరోగు

గుబ్బాబుచ్చయ్యగారి

వెంకటేశం కబామా ఏజంటు

పెలిఫోన్ నం. 4941

(శల్దాను రేట్లు)

హయిద్రాబాద్, 16-10-1956

120 శేర్ల వల్లా ఒక్కంటికి

దొడ్డు బియ్యం	52-0-0	53-0-0
సంబల్లు	53 8-0	55 0-0
సాంబల్లు	60 0-0	64 0-0
సూకలు	41 0-0	46-0-0
వరంగల్ సాంబ	64 0-0	65 8-0
కందులు పెద్దవి	46 8 0	48 0 0
కందులుచిన్నవి	40-0-0	43-0-0
మినుములు	50 0-0	53-0-0
పెసలు	41-0-0	43-0-0
పెల్లం	42-0-0	50-0-0
తెల్లజొన్నలు	47 0-0	57 8-0
పచ్చజొన్నలు	39-0-0	44-12-0
మిరపకాయలు	130-0-0	250 0-0
కొత్తమిర్చి	150-0-0	190-0-0
పసుపు	53 0-0	80-0-0
పెసర్లు	48-0-0	48-8-0
ఉల్లిగడ్డ కొత్తది	14-0-0	17-0-0
పుల్లిగడ్డ పాతది	18-0-0	23-0-0
చింతపండు కొత్తది	45 0-0	51-0-0
తెల్లనువ్వులు	95-0-0	105-0-0
ఇలాయిచిలు కిచి॥ (సం॥ 1.8)		55-8-0
జోధనశక్కరి (సం॥ 8)		90-0-0
ఆముదాలు		56 0-0
పెద్దకరంబిపప్పు	60 0-0	61-0-0
చిన్నకరంబిపప్పు	55-0-0	56-0-0
శనగపప్పు	52-0-0	53-0-0
పెసరపప్పు		68-0-0
మినుపపప్పు	72-0-0	74-0-0
అంకపిండి		46-0-0

12 శేర్ల మణుము

అల్లం	4-0-0	5 0-0
యిల్లిగడ్డ	8 0-0	9-0-0
పలుచ్చనూనె		16-2-0
ఆలుగడ్డ		4-6-0

126 గంటల ఏకధారాపాతం

బదరీనాథ్ ప్రాంతంలో జైప్రకాశ్ చిక్కుపడినవైనం

లక్నో, అక్టో 16

బదరీనాథ్ దేవాలయప్రాంతానికి సంబంధించిన ఒక మారుమూల కొండలజిల్లాలో పి-ఎస్-పి- నాయకుడు శ్రీ జైప్రకాశ్ నారాయణ భూదానపర్యటనచేస్తూ రాత్రిలేనరిస్థితిలో చిక్కుకొనిపోయారు

అక్కడ కుండపోతగా వరుసగా 126 గంటలనుండి ఒకటేవర్షమట. అందువల్ల కొండచరియలు విరిగిపోయాయి. చారులనీళ్ళు అటకాయించబడ్డాయి. ప్రయాణంచేసే చారులు వాగులనీటిలోమునిగిపోయి నందున శ్రీ జయప్రకాశ్ అక్కడ చిక్కుపడిపోయారు.

పెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య దుకాణం.

సిద్ధంబర్ బజార్

టెలిఫోన్ నం. 4890.

హైద్రాబాదు, అక్టోబర్ 13

బంగారం	103 8 0
అశోకచక్ర	104-0-0
నవరసు	68 0 0
కాండి 100 తు॥	173-0-0
బిల్లర	1-12 0

40 శేర్ల మణుము

నెయ్యి	120-0-0	120 0-0

ఈ ప్రకారము తూలోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును- తెప్పించుకోవచ్చును-



సూచన

మా పత్రిక మట్టుటలేదను షికాయతుచేయు చందాదారులు తమ చందా నెంబరు యుక్తం ఉత్తరాలు వ్రాయగలరు.

మేనేజర్
గోలకొండ పత్రిక.

అమ్మకమునకు

1. సెకండ్ హ్యాండ్ ఎవరి వేయింగు మిషన్ 1/2 టన్ను.
2. „ ఇంగ్లీషు కేనులు.
3. „ వివిధ సైజుల ఛెన్సులు.

ధరలు సాంతముగా విచారించి పరిష్కరించుకొన వచ్చును.

మేనేజరు
గోలకొండ పత్రిక.

Edited, Printed & Published by N. Narotham Reddy M.A, at the Golkonda Publications Ltd, Hyderabad